
గాయత్రీదేవి


నూకాలమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

గాయత్రీదేవిగా కనకదుర్గ

దసరా ఉత్సవాల్లో భాగంగా సతకంపట్టు వద్ద కనకదుర్గ అమ్మవారు శనివారం గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాలమ్మ ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, అనకాపల్లి

సచివాలయమా.. వైకాపా కార్యాలయమా?

గొలుగొండ, న్యూస్‌టుడే: ఎన్నికల్లో వైకాపా ప్రచారానికి వినియోగించిన టీషర్టులు, టోపీలు, జెండాలు లింగంపేట సచివాలయంలోని ఓ గదిలో ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. వీటితోపాటు జగన్ ఫొటో ఉన్న బోర్డును సర్పంచే ఇక్కడ భద్రపరిచారని తెదేపా కార్యకర్తలు చెబుతున్నారు. ఈ విషయమై శనివారం గ్రామసభలో మాజీ సర్పంచి అప్పలనాయుడు, రమణ, దేముడు, ఉప సర్పంచి సత్యనారాయణ, జనసేన కార్యకర్తలు ప్రసాద్, స్వామినాయుడు ప్రశ్నించి నిరసన తెలిపారు. వెంటనే అక్కడ్నుంచి తొలగించాలని, లేకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.


లింగంపేట సచివాలయ గదిలో వైకాపా ఎన్నికల సామగ్రి

బల్క్‌డ్రగ్ పార్క్‌లో మౌలిక సదుపాయాల కల్పన..

పరిశ్రమల రాకే ఆలస్యం!

★ వ్యర్థ రసాయనాల శుద్ధికి 244 కోట్లు
★ నక్కపల్లిలో భారీ సీఈటీ ప్లాంట్ ఏర్పాటు

ఈనాడు, అనకాపల్లి, న్యూస్‌టుడే, అచ్యుతాపురం

నక్కపల్లిలో ప్రతిష్ఠాత్మక బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వ చొరవతో అధికారులు ఓవైపు భూసేకరణకు సంబంధించి మిగిలిపోయిన సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్‌లు నిర్వహిస్తున్నారు. మరోవైపు పారిశ్రామికవాడలో మౌలిక సదుపాయాల కల్పనపైనా దృష్టిసారించారు.

రెండు వేల ఎకరాల్లో ఫార్మాస్యుటికల్ కంపెనీలు నెలకొల్పడానికి అనువుగా రూ.546 కోట్లతో అభివృద్ధి పనులకు ఇటీవల చర్యలు తీసుకున్నారు. తాజాగా ఫార్మా, పెట్రోకెమికల్స్ పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థ రసాయనాలను స్థానికంగా శుద్ధి చేసేందుకు రూ.244 కోట్లతో కామన్ ఎఫ్ల్యుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (సీఈటీపీ) ఏర్పాటు చేయడానికి టెండర్లు పిలిచారు. అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న ప్లాంట్ కంటే నాలుగు రెట్లు ఎక్కువ సామర్థ్యంతో ఇక్కడ నిర్మించబోతున్నారు.


పరిశ్రమల కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములు

సమస్య తలెత్తకుండా..

పారిశ్రామికవాడల్లో వ్యర్థాల నిర్వహణ చాలా కీలకం. పెట్టుబడులు పెట్టడానికి వచ్చే కంపెనీలు తమ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులకు అనువైన రవాణా మార్గంతో పాటు, వ్యర్థాలను నిర్వహించే వ్యవస్థ అందుబాటులో ఉందో, లేదో చూస్తారు. పెద్ద కంపెనీలు సొంతంగా వ్యర్థాలను నిర్వహించుకునే వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటున్నాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అంత భారం భరించలేవు. అందుకే కంపెనీలన్నింటికీ కలిపి వ్యర్థాల నిర్వహణకు సీఈటీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తారు. పరవాడలోని ఫార్మాసిటీలో సీఈటీపీ ప్లాంట్‌ను రాంకీ ఫార్మా సంస్థ నిర్వహిస్తోంది. అచ్యుతాపురం సెజ్‌లో ఏపీఐఐసీ ద్వారా 1.5 మిలియన్ లీటర్ పర్ డే (ఎంఎల్‌డీ) సామర్థ్యంతో సీఈటీ ప్లాంట్ నిర్వహిస్తున్నారు. దీని సామర్థ్యం చాలకపోవడంతో అక్కడి రసాయనాలను పరవాడ ఫార్మాసిటీకి తరలించాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో వ్యర్థాలను ఎవరూ లేనిచోట బయటే విడిచిపెట్టేస్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం. అలాంటి పరిస్థితి రాకుండా నక్కపల్లిలో ముందుగానే 6 ఎంఎల్‌డీ సామర్థ్యంతో రసాయన శుద్ధి యూనిట్‌ను నెలకొల్పబోతున్నారు.


అచ్యుతాపురం సెజ్‌లోని 1.5 ఎంఎల్‌డీ సీఈటీపీ ప్లాంట్

నక్కపల్లిలో ఇప్పటికే హెటిరో డ్రగ్స్ మందుల తయారీ పరిశ్రమ ఉంది. దీనికి అదనంగా ఇప్పుడు బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు కాబోతోంది. ఇదివరకే ఏపీఐఐసీ ద్వారా రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు, డీఎల్‌పురం గ్రామాల పరిధిలో 4200 ఎకరాలు సేకరించారు. అందులో 2 వేల ఎకరాలను బల్క్‌డ్రగ్ పార్క్ కోసం వినియోగించనున్నారు. దీనికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఆర్థిక సాయం చేస్తుంది. ఔషధ తయారీలో స్వయం సంవృద్ధి సాధించేందుకు ఈ భారీ పార్క్‌లు తోడ్పడనున్నాయి. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్‌లో వంద నుంచి 150 ఫార్మా పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు రూ.14 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. వీటి నుంచి ప్రత్యక్షంగా 30 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

సీఈటీపీ, మెరైన్ అవుట్‌ఫాల్‌పై ఖర్చు ఇలా..

- బల్క్‌డ్రగ్ పార్క్‌లో 6 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన సీఈటీపీ ప్లాంట్‌కు రూ.213.13 కోట్లు ఖర్చుచేయనున్నారు.
- శుద్ధిచేసిన 5.7 ఎంఎల్‌డీ రసాయన నీటిని సముద్రంలోకి విడిచిపెట్టే పైప్‌లైన్, ఇతర పనుల కోసం రూ. 22.18 కోట్లు వ్యయమవుతుంది.
- నిర్మించిన ప్లాంట్, పైపు లైన్ మూడు నెలల పాటు ట్రయల్ రన్‌కు రూ.2.98 కోట్లు ఇవ్వనున్నారు.
- ప్లాంట్ వినియోగంలోకి వచ్చిన ఆరు నెలల పాటు నిర్వహణకు రూ.5.96 కోట్లు వెచ్చిస్తారు.




సమస్యల పరిష్కారానికి చొరవ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రెవెన్యూ సంబంధ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చొరవ చూపుతానని అనకాపల్లి **ఆర్డీవో షేక్ ఆయిషా** తెలిపారు. డిప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ పూర్తిచేసుకున్న ఈమె అనకాపల్లి ఆర్డీవోగా తొలి బాధ్యతలను శనివారం చేపట్టారు. అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి నూకాలమ్మను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ఆమెకు ఇప్పటివరకు పనిచేసిన చిన్నికృష్ణ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు త్వరితగతిన సేవలు అందించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని వివరించారు.

కలప అక్రమ రవాణాకు అడ్డేది?

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

కలప అక్రమ వ్యాపారానికి గతంలో సా మిల్లులు కేంద్రంగా ఉంటే ఇప్పుడు సెజ్ పుణ్యమా అని అచ్యుతాపురం కేంద్రంగా మారుతోంది. కలపకు ఎక్కడలేని డిమాండ్ ఏర్పడడంతో ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి రోజూ అధికారికంగా కొంత, అనధికారికంగా మరికొంత రవాణా చేస్తున్నారు. కంపెనీలకు కలప అవసరం రావడంతో దీనిని కొందరు వ్యాపారంగా మారుకుంటున్నారు. గతంలో మామిడి, జీడిమామిడి, ఇతర రకాలైన కర్రలను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకొచ్చేవారు కాదు. దీంతో అటవీప్రాంతాల్లో వీటి జోలికి ఎవరూ పోయేవారు కాదు. ఇప్పుడు ఎటువంటి కలపనైనా కొనుగోలు చేయడంతో ప్రభుత్వ స్థలాల్లో పెరిగిన చెట్లను దర్జాగా నరికి తరలించేస్తున్నారు. తీర రక్షణకు అచ్యుతాపురం, రాంబిల్లి, నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, పరవాడ మండలాల పరిధిలో ఉన్న సరుగుడు తోటలను అక్రమార్కులు కొట్టేస్తూ విక్రయిస్తున్నారు. కలప ఎక్కడి నుంచి వస్తోందనే విషయం కనీసం పట్టించుకోకపోవడం, అటవీ శాఖాధికారుల మామూళ్ల మత్తులో మునగడంతో చెట్లు నేలకూలుతున్నాయి. ప్రభుత్వ స్థలాల్లో వృక్షాలను నరికివేసి వాటిని రాత్రి సమయంలో పరిమితికి మించి ప్రమాదకరంగా రవాణా చేస్తున్నారు.


సెజ్‌కి ట్రాక్టర్లో కలప తరలింపు

శ్మశానంలో మట్టి తవ్వకాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి సమీపంలో ఎస్సీలకు చెందిన శ్మశాన భూమిలో మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. పొక్లెయిన్‌తో మట్టి తవ్వకాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తహసీల్దారు లక్ష్మీదేవి స్పందించి వెంటనే వీఆర్వో నాగేశ్వరరావు, గ్రామసేవకులను అక్కడకు పంపి తవ్వకాలను నిలిపివేయించారు. పొక్లెయిన్, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ భూముల్లో అనధికారికంగా మట్టి తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


మట్టి తవ్వుతున్న పొక్లెయిన్

నేడు మంత్రి దుర్గేశ్ పర్యటన

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యటక కేంద్రాలు తైడా జంగిల్‌బెల్స్, బొర్రాగుహల్లో పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆదివారం పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు.


శనివారం అనకాపల్లి పోలీసు కార్యాలయంలో కానిస్టేబుల్ నిర్మలను అభినందిస్తున్న ఎస్పీ దీపిక

యోగా పోటీల్లో మహిళా కానిస్టేబుల్‌కు కాంస్య పతకం!


అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ యోగా పోటీల్లో కాంస్య పతకం సాధించిన అచ్యుతాపురం స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ ఎం.నిర్మలను ఎస్పీ ఎం.దీపిక అభినందించారు. ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా పోలీస్ యోగాసనాల ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఈమె ప్రతిభ చూసి కాంస్య పతకం సాధించారు. వివిధ జిల్లాల నుంచి 23 మంది పోలీసు సిబ్బంది పోటీల్లో పాల్గొనగా నిర్మల పతకం సాధించడం పట్ల శనివారం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ ఆమెను అభినందించారు.

2,618 కేజీల రేషన్ బియ్యం పట్టివేత

బుచ్చెయ్యపేట: సీతయ్యపేటలో అక్రమంగా నిల్వ ఉంచిన 2,618 కేజీల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సీఐ తిరుపతిరావు, ఎస్సై రవి సిబ్బందితో దాడులు నిర్వహించారు. యలమర్తి సతీష్‌కు చెందిన గోదాంలో 2,018 కేజీలు, ఉడతా సత్తిబాబు ఇంట్లో 600 కేజీల బియ్యం నిల్వలు లభ్యమయ్యాయి. ఈ బియ్యాన్ని రావికమతంలోని పౌరసరఫరా శాఖ గోదాముకు తరలించారు. సతీష్, సత్తిబాబుపై 6ఏ కేసులు నమోదు చేశారు. డీటీ ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవనంలోకి చొచ్చుకొచ్చాయి!

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనాలను అధికారులు పట్టించుకోని కారణంగా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఆసుపత్రి గోడలపై మొలచిన మర్రి చెట్లు వేర్లు గోడలోపలకు చొచ్చుకుని భవనాలు బీటలు వారుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిని తులసీనగర్‌లో కొత్త భవనాల్లోకి మార్చడంతో పాత భవనాలు వృథాగా ఉన్నాయి. ఈ భవనాల్లో సచివాలయాల నిర్వహణకు కోరుతున్నా అధికారులు పట్టించుకోలేదు.


ఆసుపత్రి భవనం శ్లాబ్‌లోకి చొచ్చుకొచ్చిన మర్రి చెట్టు వేర్లు

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

కశింకోట, న్యూస్‌టుడే: జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు కశింకోట తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎస్.ఝాన్సీ ఎంపికైంది. సెంట్రల్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన క్లస్టర్ లెవెల్ అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-14 విభాగంలో ఈమె ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. వారణాసిలో ఈనెల 6 నుంచి 10 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలలో ఆమె పాల్గొననుంది. ఈ సందర్భంగా శనివారం పలువురు ఆమెను అభినందించారు.


విద్యార్థిని ఝాన్సీని అభినందిస్తున్న ప్రిన్సిపల్

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/ తెలగ అవివాహిత వధూవరులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విశాఖపట్నం అక్కయ్యపాలెం అబిద్‌నగర్‌లోని రత్నమాల రెసిడెన్సీలో ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, అక్టోబరు 6న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు **91549 18858, 80080 01686** ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలను ఇక్కడ తెలిపిన వాట్సాప్ నెంబర్లకు పంపవచ్చు. - న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద శనివారం వెలుగు వీవోఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. సంఘం గౌరవ అధ్యక్షులు వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ గత అయిదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో కృషి చేస్తున్నా గౌరవ వేతనం రూ.8వేలు నెలలు తరబడి ఇవ్వకపోతే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన మూడేళ్ల కాలపరిమితి జీవో తక్షణమే రద్దు చేయాలన్నారు. మహిళా మార్టల పేరుతో వీవోఏలకు లక్ష్యాలు ఇచ్చి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. సీఐటీయూ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు శంకరరావు, కోటేశ్వరరావు తదితరులతో కలిసి డీఆర్వో బి.దయానిధి, డీఆర్‌డీఏ ఏపీడీ డైజీలకు వినతిపత్రాలు అందజేశారు. వెలుగు వీవోఏలు, సంఘం ప్రతినిధులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద వెలుగు వీవోఏల ధర్నా

స్వాగతిద్దామా.. 'సౌర'భాన్ని..!

☛ పీఎం సూర్యఘర్ పథకంతో తగ్గనున్న భారం

☛ బహుళ అంతస్తులకూ రాయితీల వర్తింపు

ఈనాడు, విశాఖపట్నం

కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందుకు 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ' పథకాన్ని ప్రవేశపెట్టింది. విద్యుత్తు ఛార్జీల భారంతో పాటు శిలాజ ఇంధన వినియోగం తగ్గించడమే ఈ పథకం లక్ష్యం. ఇంటి పైకప్పు (రూఫ్ టాప్)పై సౌర పలకలు ఏర్పాటు చేసుకుని ఆ ఇంటి అవసరాలకు తగ్గట్టు అక్కడే విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనికోసం ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు ఆకర్షణీయంగానే ఉన్నాయి. ఇదివరకు వ్యక్తిగత గృహాలున్న వారినే లక్ష్యంగా చేసుకుని సౌర విద్యుత్తు రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు బహుళ అంతస్తులకు (అపార్ట్‌మెంట్లు) కూడా రాయితీతో సోలార్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు.

★ ఒక ఇంటికి గరిష్ఠంగా మూడు కిలోవాట్ల వరకే రాయితీ ఇస్తారు. మిగతా సొమ్ము బ్యాంకు నుంచి రుణంగా ఇప్పిస్తారు. వాటిని వాయిదాల రూపంలో చెల్లించుకోవచ్చు. ఒక కిలోవాట్‌కు సోలార్ పలకల ఏర్పాటు కోసం ఇంటి పైకప్పులో 100 చ.అ ఖాళీ స్థలం ఉండాలి. ★ బహుళ అంతస్తుల్లో కూడా ఒక్కో ఫ్లాట్‌కు 3 కిలోవాట్ల చొప్పున ఎన్ని ఫ్లాట్లు ఉంటే అంత సామర్థ్యంతో సౌర పలకలు ఏర్పాటు చేసుకోవచ్చు. గరిష్ఠంగా 500 కె.వీ సోలార్ విద్యుత్తుకు రాయితీ ఇస్తారు. వ్యక్తిగత గృహాలు మాదిరిగా కాకుండా కిలోవాట్‌కు రూ.18 వేలు చొప్పున ప్రభుత్వం ఇస్తుంది. మిగతా సొమ్ము బ్యాంకుల నుంచి రుణం తీసుకోవచ్చు.

వ్యక్తిగత గృహాలకు సోలార్ పలకల ఏర్పాటుకు సర్కారు ఇచ్చే రాయితీలు ఇలా

సామర్థ్యం	నెలకు ఉత్పత్తి అయ్యే విద్యుత్తు (యూనిట్లలో)	ప్రాజెక్టు విలువ (రూ.ల్లో)	ప్రభుత్వ రాయితీ (రూ.ల్లో)
1 కిలోవాట్	120	60,000	30,000
2 కిలోవాట్	240	1,20,000	60,000
3 కిలోవాట్	360	1,80,000	78,000

ఉమ్మడి జిల్లాలో ఇటీవల జారీచేసిన సోలార్ కనెక్షన్లు విశాఖ 547 అనకాపల్లి 148

బహుళ అంతస్తులకు ఉపయోగం ఇలా..

అపార్ట్‌మెంట్లలో లిఫ్ట్, కారిడార్లలో లైటింగ్, నీటి మోటార్ల వినియోగానికి కలిపి కామన్ మీటర్లు ఉంటాయి. మధురవాడలో ఓ అపార్ట్‌మెంట్ కామన్ మీటర్ విద్యుత్తు బిల్లు నెలకు రూ.మూడు లక్షలు పైనే వస్తోంది. బహుళ అంతస్తుల్లో వ్యక్తిగతంగా సోలార్ పరికరాలు ఏర్పాటు చేసుకోవడానికి కుదరదు కాబట్టి కామన్‌గా వినియోగించే విద్యుత్తు అవసరాలకు సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటే చాలావరకు ఖర్చు ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు అపార్ట్‌మెంట్ సంక్షేమ సంఘాలకు అవగాహన కల్పిస్తుండటంతో ఇప్పుడిప్పుడే కొందరు సోలార్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు.


సోలార్ విద్యుత్తుపై అపార్ట్‌మెంట్‌వాసులకు అవగాహన కల్పిస్తున్న ఈపీడీసీఎల్ అధికారులు

విస్తృత ప్రచారం చేస్తున్నాం..



విద్యుత్తు ఛార్జీల భారం తగ్గించుకోవడానికి రూఫ్ టాప్ సోలార్ మంచి మార్గం. అపార్ట్‌మెంట్లకు స్వయంగా వెళ్లి సౌర విద్యుత్తుపై అవగాహన కల్పిస్తున్నాం. సహాయ సంచాలకులు వారి పరిధిలో నెలకు 10 సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేసేలా లక్ష్యాలను విధించాం. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే చాలు, మిగతా వ్యవహారం అంతా మా సిబ్బందే చూసుకుంటారు.

- గొప్పు ప్రసాద్, ఎస్ఈ, ఈపీడీసీఎల్, అనకాపల్లి

ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని డీఆర్వో బి.దయానిధి కోరారు. కలెక్టరేట్‌లో శనివారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2025కు సంబంధించి ఇంటింటా ఓటరు జాబితా తనిఖీ 99.89 పూర్తి చేశామన్నారు. జిల్లాలో 12,90,276 మంది ఓటర్లు ఉన్నారని వీరిలో 12,88,801 ఓటర్లను ధృవీకరించామన్నారు. అక్టోబరు 29న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. జిల్లాలో ఉన్న 1529 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో మాడుగుల నియోజకవర్గం నుంచి నాలుగు, నర్సీపట్నం నుంచి ఏడు పోలింగ్ కేంద్రాల మార్పునకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపామన్నారు. 18 ఏళ్లు నిండిన ఓటర్లు అందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నవంబరు 9, 10, 23, 24 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ముసాయిదా ఓటర్లు జాబితా ప్రచురణతో పాటు పోలింగ్ స్టేషన్లు జాబితాలను ప్రచురిస్తామన్నారు. సవరణలకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. వివిధ సమస్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఆర్వోతో చర్చించారు. ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాయుడు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న డీఆర్వో దయానిధి

సీజీఆర్ఎఫ్ సదస్సు 9న

పాడేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలోని పాడేరు డివిజన్‌లో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 9వ తేదీన సీజీఆర్ఎఫ్ సదస్సు నిర్వహించనున్నట్లు పాడేరు ఏఈ ఎ.వి.ఎన్.ఎం అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే సదస్సులో వినియోగదారులు నేరుగా పాల్గొని సరఫరాలో అంతరాయాలు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. ఈ సదస్సులో సీజీఆర్ఎఫ్ కమిటీ అధ్యక్షులు, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ, సభ్యులు హాజరుకానున్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మునగపాక, న్యూస్‌టుడే: వాడ్రాపల్లి, పాటిపల్లిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు, డ్వాక్రా సంఘాల పనితీరును శనివారం కేంద్ర బృందం పరిశీలించింది. ఈ బృంద సభ్యులు అనిల్ గైక్వాడ్, అనిల్ నిమ్బోకర్ పాటిపల్లిలో తడిపొడి చెత్త కేంద్రాన్ని పరిశీలించారు. ఉపాధి పనులను పరిశీలించారు. కూలి సొమ్ముపై అడిగి తెలుసుకొన్నారు. డ్వాక్రా మహిళలతో సమావేశమయ్యారు. రుణాలు మంజూరు, సకాలంలో చెల్లిస్తున్నారా? లేదా? అని ప్రశ్నించారు. చెరువుగట్లపై నాటిన కొబ్బరి మొక్కలను పరిశీలించారు. వాడ్రాపల్లి సచివాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన ఇంకుడు గంతను పరిశీలించారు. పక్కా గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఎంపీడీఓ ప్రసాద్‌కుమార్, డీపీఎం శ్రీనివాస్, ఏపీఓ శివ, ఎరకయ్య, వెలుగు ఏపీఎం కొండమ్మ, సర్పంచులు ఆడారి కృష్ణవేణి పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో అవార్డు సాధనే లక్ష్యంగా గ్రామస్థులు, ఉద్యోగులు పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి సూచించారు. మండలంలోని డీఎల్‌పురంలో శనివారం ఆమె పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్యం, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ విభాగాల్లో పంచాయతీల తీరుతెన్నులను పరిశీలించి కేంద్రం అవార్డులు ఇవ్వనుందని అన్నారు. డీఎల్‌పురం పంచాయతీ చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ కేటగిరీలో రాష్ట్రస్థాయిలో ఎంపికై జాతీయ స్థాయికి పోటీ పడుతుండటం శుభపరిణామమన్నారు. జాతీయ స్థాయిలో అవార్డు సాధించడానికి గ్రామంలో ఆయా అంశాల్లో పక్కాగా మంచి నిర్వహణ ఉండాలన్నారు. ఉద్యోగులు మరింత పట్టుదలతో పనిచేయాలని, సోమవారం కేంద్ర బృందం రానుందన్నారు. దీన్ని సాధిస్తే జాతీయ స్థాయిలో పేరొస్తుందన్నారు. తగిన సహకారం అందించాలని స్థానికులను కోరారు. మిగిలిన పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగు, ఇతరత్రా అంశాల్లో మెరుగైన పనితీరు కనబర్చాలన్నారు. ఎంపీడీఓ డి.సీతారామరాజు, కార్యదర్శి నరసింగరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


డీఎల్‌పురంలో స్థానికులతో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి

తిరువీధుల్లో ఊరేగిన ఉత్సవమూర్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న సతీసమేతంగా శనివారం తిరువీధుల్లో ఊరేగారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ఉదయం నిజరూపానికి అభిషేకం, నిత్యార్చన గావించిన ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు తర్వాత విశేష పూజలు చేశారు. ఆలయంలో బలిహరణ చేపట్టారు. తర్వాత ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంలో అందంగా అలంకరించారు. అనంతరం సన్నాయి, వాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. భక్తులు హారతులు పట్టి దర్శనం చేసుకున్నారు. ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో ఉమ్మడి విశాఖలోని వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనార్థం భక్తులు ఆలయానికి అధికసంఖ్యలో చేరుకున్నారు.


రాజాధిరాజ వాహనంలో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

అనకాపల్లిలో దారి దోపిడీ


ఉద్యోగినిని కత్తితో బెదిరించి నగదు కాజేసిన మహిళలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో పట్టపగలే దారి దోపిడీ జరిగింది. ఆటోలో వెళ్తున్న మహిళా ఉద్యోగినిని కత్తితో బెదిరించిన ఇద్దరు మహిళలు రూ. 1.80 లక్షల నగదు ఎత్తుకుపోయారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు కథనం ప్రకారం.. విశాఖ నగరంలోని కూర్మన్నపాలెంలో నివాసం ఉంటున్న చెక్కా సుధ సీలేరులోని ఏపీ జెన్‌కోలో ఉద్యోగం చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఈమె ఆర్టీసీ బస్సులో సీలేరు నుంచి అనకాపల్లి వచ్చారు. ఇక్కడి నుంచి కూర్మన్నపాలెం వెళ్లడానికి ఆర్టీసీ కాంప్లెక్స్ బయట వేచి ఉన్న సమయంలో ఆటోతో ఇద్దరు మహిళలతో వచ్చిన డ్రైవర్ గాజువాక వెళ్తున్నట్లు చెప్పడంతో సుధ ఆటో ఎక్కారు. జలగలమదుం జాతీయ రహదారి వద్ద ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు సుధను కత్తితో బెదిరించి ఈమె బ్యాగులో ఉన్న రూ. 1.80 లక్షల నగదు తీసుకుని ఆటో నుంచి బయటకు తోసేసి పరారయ్యారు. గాయపడిన సుధ జరిగిన విషయాన్ని భర్తకు చెప్పడంతో గాజువాకలోని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు. శనివారం అనకాపల్లి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సుధ జరిగిన విషయాన్ని పోలీసులకు చెప్పడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పర్యాటకాభివృద్ధికి రాష్ట్రంలో త్వరలో గోల్ఫ్ కోర్సు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

విశాఖపట్నం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో క్రీడాభివృద్ధిలో భాగంగా అమరావతిలో గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఈస్టు పాయింట్ గోల్ఫ్‌క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ విజేతలకు బహుమతుల ప్రదానంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతీ క్రీడాకారుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు కృషిచేయాలన్నారు. క్రీడలు జీవితంలో ఒక భాగం కావాలన్నారు. అనంతరం టోర్నమెంట్ విజేత అంగద్ చీమా, ద్వితీయ విజేత అమాండ్ ఆర్టలను మంత్రి అభినందించి వారికి నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని నిర్వాహకులు సన్మానించారు. ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా సి.ఈ.ఒ. ఉత్తమ్ సింగ్, డైరెక్టర్ వికాస్ సింగ్, క్లబ్ ప్రతినిధులు రాజా, రామకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.



మంత్రి దుర్గేష్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

సెజ్ ఖాళీ స్థలాల్లో కంకర అక్రమ తవ్వకాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: సెజ్‌లో ఖాళీ స్థలాలపై కంకర దొంగల కన్ను పడింది. రాత్రివేళ, సెలవు రోజుల్లో యంత్రాలతో కంకరను తవ్వేసి లారీల్లో తరలిస్తున్నారు. ఖాళీ స్థలాలను పర్యవేక్షించాల్సిన ఏపీఐఐసీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు న్నాయి. సెజ్‌తో పాటు, డీనోటిపై చేసిన ఖాళీ స్థలాలను అక్రమార్కులు ఎంచుకొని దర్జాగా తవ్వేస్తున్నారు. పరిశ్రమల్లో ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులుబ కంకర తవ్వకాలపై దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజూ లారీలతో కంకరను తరలిస్తున్నారు.


సెజ్‌లో పూడి పరిశ్రమల కారిడార్ పరిధిలో కంకరను తవ్వకం


సెజ్‌లో మోటూరుపాలెం ప్రాంతంలో..

బాధ్యులపై చర్యలు

కంకర తవ్వకాలపై ఏపీఐఐసీ జోనల్ మేనేజరు హరిప్రసాదరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఖాళీ స్థలాల్లో తవ్వకాలు చేసే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ తవ్వకాలను నిరోధించే బాధ్యత తమదేనని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయిస్తామన్నారు.

అలలపై ప్రయాణం.. అమ్మవారి దర్శనం..!


కొండపై అమ్మవారి ఆలయం

- న్యూస్‌టుడే, మల్కాపురం

దసరా నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతం సాగరగిరి కనకదుర్గ అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులు సముద్రంపై ప్రయాణించొచ్చు. రోజూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పోర్టు జెట్టీ వద్ద బోట్లు అందుబాటులో ఉంటున్నాయి.



ఏళ్ల కిందట విశాఖ పోర్టుకు సంబంధించిన అభివృద్ధి పనులు జరుగుతున్న వేళ... ఓ గుత్తేదారుకు సముద్రంలో దొరికిన అమ్మవారి విగ్రహాన్ని సాగరం ఒడ్డున దట్టమైన అడవితో నిండిన కొండపై ప్రతిష్ఠించారు. ప్రస్తుతం అమ్మవారి ఆలయంతో పాటు, దుర్గామల్లేశ్వరస్వామి, దుర్గా గణపతి, కామేశ్వరీ దేవి ఆలయాలు, నవగ్రహ విగ్రహాలు భక్తుల పూజలు అందుకుంటున్నాయి.

అటు సాగరం... ఇటు నగరం

'సాగరగిరి కనకదుర్గమ్మ' ఆలయంలో దసరా ఉత్సవాలు

దేవాలయం చుట్టూ ఉన్న విశాలమైన పచ్చని కొండలు భక్తులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. దేవాలయ ప్రాంగణంలోనూ ఉద్యానవనాన్ని తీర్చిదిద్ది, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. కొండపై వ్యూపాయింట్ వద్ద భక్తులు స్వీయచిత్రాలు తీసుకుంటూ ఆనందంగా గడుపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ఓ వైపు సముద్రం, మరోవైపు విశాఖ నగరం అందంగా కనిపిస్తుంటాయి.

ఇలా వెళ్లొచ్చు..!

హిందుస్థాన్ షిప్‌యార్డు సమీప కొండపై ఉన్న ఆలయంలో నిత్యం పూజలు జరుగుతుంటాయి. సాధారణ రోజుల్లో నగరానికి చెందిన భక్తులు అమ్మవారి దర్శనానికి వెళ్లాలంటే... షిప్‌యార్డు సమీపంలోకి చేరుకుని, అక్కడ నుంచి రోడ్డు మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.

★ గాజువాక నుంచి వెళ్లే భక్తులు సింధియా కూడలికి చేరుకుని, అక్కడ నుంచి హిందుస్థాన్ షిప్‌యార్డు వెనుక ఉన్న ఆలయానికి సొంత వాహనాల్లో గాని, ఆటోల్లో గాని వెళ్లే అవకాశం ఉంటుంది.

★ దసరా ఉత్సవాల తొమ్మిది రోజులు మాత్రం సాగరంలో బోట్లపై ప్రయాణించే వీలుంటుంది. భక్తులు ఎవరైనా వాహనాల్లో పాతపోస్టాఫీసు కూడలికి చేరుకోవాలి. అక్కడ పోర్టు వెంకటేశ్వరస్వామి దేవాలయం పక్కన పోర్టు జెట్టీ నుంచి బోట్లు ద్వారా సముద్రంలో ప్రయాణించి అమ్మవారి ఆలయం కొండ వద్దకు చేరుకోవచ్చు. బోటు దిగిన తర్వాత ఉచిత ఆటోల్లో కొండపై ఆలయానికి వెళ్లొచ్చు.

ఉత్సవాలు ఇలా..

శరన్నవరాత్రుల తొమ్మిది రోజులూ ఉదయం 5 గంటల నుంచే ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. రోజుకో అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. రోజూ సాయంత్రం ఆరు గంటల తర్వాత సప్త నేత్ర హారతి (ఏడు రకాల హారతులు) ఇవ్వడం ఆనవాయితీ. 'దశమి' తర్వాత ఏకాదశి రోజున విశాఖ పోర్టు అనుమతితో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బోటుపై సముద్రంలోకి తీసుకెళ్లి తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు.


సముద్రంలో బోటుపై ఆలయానికి వెళ్తున్న భక్తులు

సెల్‌పాయింట్‌లో రజతోత్సవం, దసరా ఆఫర్లు

విశాఖపట్నం (కార్పొరేషన్), న్యూస్‌టుడే: మొబైల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రిటైలర్ సెల్‌పాయింట్ ఇండియా లిమిటెడ్ రజతోత్సవం, దసరా పండుగ సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు ప్రకటించింది. లక్కీడ్రాలో మోటార్‌బైక్‌లు, మొబైల్‌ఫోన్లు బహుమతులుగా గెలుచుకోవచ్చని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండే తెలిపారు. డెబిట్‌కార్డు, ఈఎంఐ, క్రెడిట్ కార్డు ఈఎంఐలతో సహా వడ్డీలేని సులభమైన పద్ధతిలో చెల్లించే సదుపాయం కల్పించారు. ఒప్పో ఎఫ్ 27 5జి సిరీస్, రెనో 12ప్రో 5 జి కొనుగోలుపై రూ. 10లక్షల వరకు పొందే అవకాశం, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై రూ. 20 వేల వరకు తగ్గింపు, భాగస్వామ్య బ్యాంకుల ద్వారా 10శాతం వరకు తక్షణ క్యాష్‌బ్యాక్ సదుపాయం, అప్‌గ్రేడ్, మార్పిడి చేయడం ద్వారా రూ. 20వేల వరకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. శ్యామ్‌సంగ్, ఎంఐ, ఎల్‌జి, సోని, వర్ల్‌పూల్, హయర్, ఏస్ వంటి ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులపై 50శాతం వరకు తగ్గింపు, అన్ని బ్రాండ్ల యాక్సెసరీస్‌పై 60శాతం తగ్గింపు పొందవచ్చని తెలిపారు. సెల్‌పాయింట్ అన్ని రిటైల్ అవుట్‌లెట్స్‌లో, ఆన్‌లైన్ వేదికపై ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

పూర్తయిన వెసల్ రీఫిట్ పనులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : భారతీయ తీరగస్తీ దళానికి చెందిన ఓపీ వెసల్‌కు నిర్ణీత గడువు కంటే ముందుగానే హిందుస్థాన్ షిప్‌యార్డులో రీఫిట్ పనులు పూర్తి చేసినట్టు శనివారం షిప్‌యార్డు యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. సంస్థలోని రిపేర్ కాంప్లెక్స్‌లో సీఎన్‌సీ యంత్ర సాయంతో, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి షాఫ్ట్ తొలగించకుండానే బేరింగ్, సీల్స్ వేసినట్టు స్పష్టం చేశాయి. వెసల్‌కు మొత్తం 85 రకాల విడిభాగాలు బిగించినట్టు వెల్లడించాయి.

ఒకరి అనుమానాస్పద మృతి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం ఏడుకాలువల ప్రాంతం సమీపంలోని పీబీసీ కాలువలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న అతడి సోదరుడు పిఠాపురం పోలీసుకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వారి వివరాల మేరకు.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాల్తేరుకు చెందిన నానాజీ అయిదేళ్ల క్రితం కాకినాడ గ్రామీణ మండలం రామేశ్వరంలోని అత్తవారింటికి వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. ఇతడికి భార్య రాధాదేవి, ఇద్దరు మగ పిల్లలున్నారు. అయిదు నెలలుగా పిఠాపురంలోని ఓ కేబుల్ ఆపరేటర్ వద్ద పని చేస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి పీబీసీ కాలువలో నానాజీ మృతదేహం ఉందని అతని కుటుంబ సభ్యులకు ఓ వ్యక్తి సమాచారం ఇచ్చాడు. నానాజీ సోదరుడు అరుణ్‌శేఖర్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారొచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు మాత్రం ఎవరో కావాలనే నానాజీని హత్య చేశారని ఆరోపిస్తున్నారు.


దడాల నానాజీ

విద్యార్థి ప్రాణం తీసిన విద్యుత్తు తీగలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: ఉదయాన్నే పొలం పనులకు వెళ్లిన తల్లిదండ్రుల వద్దకు బయలుదేరిన విద్యార్థి వేలాడుతున్న కరెంటు తీగలను తగలడంతో విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాడు. బుచ్చెయ్యపేట మండలం పి.భీమవరం గ్రామంలో శనివారం ఈ ఘటన చోటచేసుకుంది. ఎస్సై శ్రీనివాసరావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన వేపాడ అప్పలనాయుడు, నాగమణి దంపతులకు కుమార్తె హేమలత, కుమారుడు భువనశంకర్ ఉన్నారు. వడ్డాది జడ్పీ పాఠశాలలో శంకర్ పదో తరగతి చదువుతున్నాడు. కుమార్తె హేమలత ఇంటరు చదువుతోంది. పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో ఇంటి వద్దే ఉన్న కుమారుడు పొలంలో పనిచేస్తున్న తల్లిదండ్రుల వద్దకు బయలుదేరాడు. రెండు రోజుల కిందట వీచిన గాలులకు బంజరు పొలం వద్ద చెట్టుకొమ్మలు విరిగి పడి విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. వాటిని చూసుకోకుండా అటుగా వచ్చిన భువనశంకర్ తీగలకు తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. సమీపంలో పనిచేస్తున్న వారు కర్రతో కొట్టి కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే శరీరమంతా గాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు పరుగున అక్కడకు చేరుకున్నారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కుమారుడు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. తండ్రి అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. పోస్టుమార్టం నిమిత్తం బాలుడి మృతదేహాన్ని అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు.


భువనశంకర్ (పాత చిత్రం)

హత్యకేసు గుట్టువిప్పిన విజిటింగ్ కార్డు

మద్యం మత్తులో స్నేహితుడిని చంపేశారు!

నిందితుల ఆటకట్టించిన పోలీసులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ చింతలూరు గ్రామ సమీపంలోని టేకుతోటలో గత నెల 27న గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఈ కేసును చింతపల్లి ఎస్సై అరుణ్ కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు. దీనికి సంబంధించి సీఐ రమేష్ శనివారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాజమహేంద్రవరానికి చెందిన దొడ్డి రాజా అర్జున్ (50) వడ్రంగి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడు మద్యానికి బానిస కావడంతో 20 ఏళ్ల క్రితం భార్య, పిల్లలు ఈయన్ను వదిలేసి హైదరాబాద్ వెళ్లి జీవిస్తున్నారు. రాజా అర్జున్ రాజమహేంద్రవరంలో సోదరి వద్ద ఉంటున్నారు. ఇతడు స్నేహితులు వెంకటేష్, పుష్పరాజ్‌లతో కలిసి రోజూ మద్యం తాగుతుండేవాడు. వీరంతా వడ్రంగి పని నిమిత్తం మన్యం ప్రాంతానికి వెళ్లాలని నిర్ణయించి రాజమహేంద్రవరానికి చెందిన ఇంటీరియర్ డెకరేషన్ షాపు యజమాని వద్ద విజిటింగ్ కార్డులు తీసుకున్నారు. గత నెల 27న చింతపల్లి మండలం లోతుగెడ్డ కూడలికి ముగ్గురూ చేరుకున్నారు. మద్యం మత్తులో వీరి మధ్య తగాదా నెలకొంది. ఈ నేపథ్యంలో రాజా అర్జున్‌ను హతమార్చాలని పుష్పరాజ్, వెంకటేష్‌లు భావించారు. లోతుగెడ్డ కూడలిలో నాటుసారా కొనుగోలు చేసి సమీపంలోని టేకు తోటల్లోకి వెళ్లారు. రాజా అర్జున్‌తో ఎక్కువగా సారా తాగించారు. మద్యం మత్తులోనున్న అతడి తలపై రాయితో కొట్టి చంపేసి ఏమీ తెలియనట్టు వెళ్లిపోయారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సంఘటనా స్థలం వద్ద విజిటింగ్ కార్డు లభించింది. దీని ఆధారంగా రాజమహేంద్రవరం వెళ్లి విచారించారు. స్నేహితులే చంపేశారని గుర్తించి, డౌనూరు వద్ద మద్యం తాగుతుండగా వారిద్దరినీ చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నామని సీఐ తెలిపారు.


నిందితులతో చింతపల్లి సీఐ రమేష్, ఎస్సై అరుణ్‌కిరణ్, సిబ్బంది

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	137	130
డ్రెస్‌డ్	199	230
స్కిన్‌లెస్	226	240

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

భక్తిశ్రద్ధలతో అంబలం పూజ



నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కాగితలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన అంబలం పూజ భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామంలోని భవానీలు పీఠాన్ని తయారు చేశారు. అనంతరం గురు భవానీల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా భవానీలు అమ్మవారి పాటలు, నృత్యాలు చేశారు. అనంతరం ప్రసాదాలు అందరికీ పంచిపెట్టారు.

భయపెడుతున్న రోడ్లు



ఏటికొప్పాక రైల్వే గేటు సమీపాన..



ఈ రోడ్డుపై రాకపోకలు ఎలా?

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఏటికొప్పాక గ్రామానికి వెళ్లాలంటే సరైన రోడ్డులేక ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. నాలుగేళ్ల కిందటే పాడైపోయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. నాటి పాలకుల పాపానికి నేటికీ గ్రామస్థులు నరకం చవి చూస్తున్నారు. ఈ గ్రామం లక్కబొమ్మల తయారీలో దేశంలోనే గుర్తింపు పొందింది. ఇంత ప్రాధాన్యత గల గ్రామానికి వెళ్లాలంటే తారురోడ్డు కొట్టుకుపోయి మట్టిరోడ్డులా మారింది. రోడ్డులో సగభాగం కోతకు గురైంది. పెద్దగోతులు పడటం వల్ల కార్లు ఇతర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. గత వైకాపా జగన్ ప్రభుత్వంలో దీని మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అసలే ఇరుకు రోడ్డు దీనికి తోడు పెద్ద గోతుల కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారు. వేసిన తారురోడ్డు అంతా కొట్టుకుపోయింది. అంచులు కోతకు గురయ్యాయి. రాత్రుల సమయంలో వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మరింత దెబ్బతింది. కూటమి ప్రభుత్వం ఈ రోడ్డుకి మరమ్మతులు చేయిస్తుందని ఏటికొప్పాక ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: నర్సీపట్నం - అడ్డురోడ్డు ప్రధాన మార్గంలోని ఐండేశమ్మవారి దగ్గర రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. పందూరు-రామచంద్రపురం సమీపంలో వరహా నది ఆనుకొని మూలరోడ్డు ఉంది. ఈ రహదారిలో వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తాయి. రక్షణగోడ శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులకు రెప్ప మూస్తే ప్రమాదం జరిగినట్లే! రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు పంపామని ఆర్‌అండ్‌బీ అధికారులు ఏళ్ల తరబడి చెప్పడమే తప్ప.. పనులు మొదలుపెట్టిన జాడ లేదు. ఇటీవల కురిసిన వర్షాలకు నది ప్రవాహంతో మూల రోడ్డు ప్రాంతంలో రోడ్డు కూడా కోతకు గురైంది. హోంమంత్రి వంగలపూడి అనిత చొరవతో కోతకు గురైన ప్రదేశాన్ని మట్టితో పూడ్చి, రాయి గోడ కట్టడంతో, ప్రయాణికులకు తాత్కాలిక ఉపశమనం లభించింది.. ఆర్‌అండ్‌బీ అధికారులు రక్షణ గోడ నిర్మించి, రోడ్డు అభివృద్ధి పనులను చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



వాగు ఒడ్డున శిథిలావస్థకు చేరిన రక్షణ గోడ

మందుల కొరత బాధలేదిక!

కూటమి సర్కారు చొరవతో పెరిగిన బడ్జెట్

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి రోజుకి 600 నుంచి 800 వరకు ఓపీ వస్తుంటారు. వీరికి చికిత్స అనంతరం ఆసుపత్రిలో మందులు అందిస్తారు. మూడునెలలకు రూ. 20 లక్షల బడ్జెట్ ఉండేది. ఇది సరిపోవడం లేదని ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. ఈ నేపథ్యంలో రూ. 29 లక్షలు పెంచారు. పెరుగుతున్న ఓపీకి తగ్గట్టు ఈ నిధులను మరింత పెంచాల్సి ఉండగా మూడు నెలల పాటు సరిపోయే నిధులు పెంచే ఆలోచనలో ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం. అనకాపల్లి ఆసుపత్రిలో జనరల్, కంటి, ఈఎన్‌టీ, గైనిక్, ఆర్థో సర్జరీలు అధికంగా జరుగుతున్నాయి. ఆసుపత్రిలో సర్జరీల పరికరాల కొరత ఏర్పడుతోంది. వీటిని రోగులతో కొనిపిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సర్జరీ పరికరాలు కొనుగోలు సమయంలో డబ్బుల కోసం కొంతమంది సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. మూడునెలల సర్జికల్ బడ్జెట్‌ను గతంలో రూ.5.50 లక్షలు ఇచ్చేవారు. తాజాగా దీన్ని రూ. 7 లక్షలకు పెంచారు. సర్జికల్ బడ్జెట్‌ను పెంచిన నేపథ్యంలో ఇక నుంచి రోగికి అవసరమైన అన్నింటినీ ప్రభుత్వమే సమకూర్చేస్తే బయట కొనుగోలుకు అవకాశం ఉండదు. ఫలితంగా సిబ్బంది చేతివాటం ప్రదర్శించే అవకాశం ఉండదని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



అనకాపల్లి జిల్లా ఆసుపత్రి

ఆసుపత్రుల్లో మందుల కొరత తీర్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న ఆరోగ్య రక్ష పేరుతో గ్రామాల్లో శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన నేపథ్యంలో జిల్లా, ఏరియా ఆసుపత్రులకు మందుల బడ్జెట్‌ను తగ్గించారు. ఫలితంగా ఆసుపత్రుల్లో మందుల కొరత ఏర్పడేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలకు సంబంధించి బడ్జెట్‌ను పెంచడంతో సమస్య తీరనుంది.

అన్ని రకాలూ అందుబాటులో ఉండేలా..

ఆసుపత్రికి కేటాయించిన నిధులతో విశాఖపట్నం సెంట్రల్ డ్రగ్ నుంచి మందులను తెస్తారు. కొన్ని రకాల మందులు స్టోర్‌కి రాకపోవడంతో ఇండెంట్ పెట్టినా వీటిని సమకూర్చలేని దుస్థితి ఏర్పడుతుంది. గ్యాస్ట్రిక్, శస్త్రచికిత్స సమయంలో మత్తు ఇచ్చే ఇంజక్షన్లో కొన్ని రకాలు దొరకడం లేదు. శస్త్రచికిత్సలకు అవసరమైన గ్లౌజులు, యూరిన్ బ్యాగులు వంటివి లేకపోవడంతో రోగులు బయట కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. ఆసుపత్రులకు మందుల బడ్జెట్‌ను పెంచడంతో పాటు సెంట్రల్‌స్టోర్‌లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రోగులకు మేలు కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆసుపత్రుల్లో మందులు కొరత ఏర్పడకుండా పేద రోగులకు ప్రయోజనం చేకూరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



మందుల కౌంటర్ వద్ద రోగులు

ఇబ్బందులు తొలగనున్నాయ్..



జిల్లా ఆసుపత్రిలో మందుల కొరత ఎదురవకుండా చర్యలు తీసుకుంటున్నాం. బడ్జెట్ పెంచాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపాం. మూడునెలల బడ్జెట్ పెంచారు. మందులు, సర్జికల్ బడ్జెట్ పెంచడం వల్ల ఇబ్బందులు తొలగనున్నాయి. రోగులకు అవసరమైన అన్ని మందులు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.
– డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్

అ వీ ఇ వీ

నిస్వార్థ సేవలతో గుర్తింపు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విశ్రాంత ఉపాధ్యాయిని లోకారెడ్డి పద్మావతి కళావేదికలు నిర్మిస్తూ నిస్వార్థమైన సేవలు అందించారని ఎస్.రాయవరం పీఆర్టీయూ సభ్యులు కొనియాడారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ధర్మవరం-అగ్రహారంలోని ఆమెను పలువురు పలువురు ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసించారు. అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని, మరిన్ని పాఠశాలలకు సేవలు అందించాలని ఉపాధ్యాయుడు గారా ప్రకాష్ పేర్కొన్నారు. శ్రీనివాస్, నాగేశ్వరరావు, కొండబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన సమాజమే కీలకం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: విలువలతో కూడిన సమాజానికి అందరూ భాగస్వాములు కావాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం అడ్డురోడ్డు శాఖను ఆయన ప్రారంభించారు. అనంతరం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మృతదేహాలను నిల్వ ఉంచే ఫ్రీజర్‌ను ప్రారంభించారు. జానకిరామరాజు, కృష్ణంరాజు, దాట్ల రాజన్‌రాజు, నల్లపరాజు వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో బృందాల పర్యటన

నక్కపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఈ నెల 8, 9 తేదీల్లో పలు జాతీయ బృందాలు పర్యటిస్తాయని, ఉద్యోగులంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ డి.సీతారామరాజు సూచించారు. నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులతో సమావేశమయ్యారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఉపాధి పనులు, గృహ నిర్మాణ పథకం, అంగన్‌వాడీ కేంద్రాలు, పొదుపు సంఘాల సభ్యుల పనితీరు తదితర వాటిని పర్యవేక్షిస్తారన్నారు.

విద్యుత్తు ఏఈగా శ్రీనివాసరావు

అచ్యుతాపురం: అచ్యుతాపురం విద్యుత్తు ఏఈ ఎం.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

గ్రామాల్లో పరిశుభ్రతే ధ్యేయం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎంపీడీవో కొండలరావు పేర్కొన్నారు. లైనుకొత్తూరులో శుక్రవారం పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛతే సేవ కార్యక్రమం చేపట్టారు. పరిసరాల శుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చునని సూచించారు. కార్యదర్శి సత్యనారాయణ, వెలుగు ఏపీఎం రాణి, జనసేన నాయకులు లవుడు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.




లైనుకొత్తూరులో చెత్తను తొలగిస్తున్న అధికారులు

ఈదురుగాలులతో వర్షం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక, అరబుపాలెం, ఒంపోలు, మూలపేటల్లో శనివారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. అరటి, చెరకు, మొక్కజొన్న తోటలు నేలకొరిగాయి. పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నాగులాపల్లి నుంచి మునగపాక, అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్లపై కొమ్మలు విరిగిపడి రాకపోకలకు అంతరాయం కలిగించింది..

అన్నపూర్ణాదేవిగా కనకదుర్గ



కశింకోట శివాలయం వీధిలో కొలువుదీరిన కనకదుర్గమ్మ



కాగితలో..



కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



పెద్దవీధిలో..



గౌరీపరమేశ్వరి అమ్మవారు..

అనకాపల్లి పట్టణం, నెహ్రూచౌక్, కశింకోట, అచ్యుతాపురం, మునగపాక, నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లిలో దసరా ఉత్సవాల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కశింకోట కనకదుర్గమ్మను అన్నపూర్ణాదేవీగా అలంకరించారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, అభిషేకాలు, అలంకరణ చేశారు. త్రిపురాంతక స్వామి దేవాలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవీగా అలంకరించి పూజలు నిర్వహించారు. శివాలయం వీధి, పెదబజారు వీధి, పూసర్లవీధి, కస్పావీధి, అమిరిపల్లి వీధుల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలు ఆకట్టుకున్నాయి. గవరపాలెం శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో గౌరీపరమేశ్వరి గజలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. శ్రీకామాక్షిదేవి ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. హరిపాలెం-అందలాపల్లి శ్రీభగీరథీ అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. మునగపాక నందీశ్వరప్రాంగణంలో భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు. అమ్మవారికి శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. కాగిత దుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఉద్దండపురం ఆలయం వద్ద భవానీలకు భారీఎత్తున భిక్ష ఏర్పాటు చేశారు. నక్కపల్లిలో వందల మంది భవానీలకు దాతల సాయంతో భిక్ష జరిగింది. సీతంపాలెం గ్రామానికి చెందిన భవానీ భక్తుడు ప్రసాదుల నూకరాజు కాలినడకన దుర్గమ్మ దర్శనానికి ఇక్కడి నుంచి విజయవాడ బయలుదేరాడు.



పిసినికాడలో..



అన్నపూర్ణాదేవిగా..



అనకాపల్లిలో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఆకట్టుకున్న దసరా సంబరాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని డైట్ కళాశాలలో శనివారం దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు విద్యార్థులు పూజలు చేశారు. అనంతరం నాటి చరిత్రను కళ్లకు కట్టేలా మహిళా విద్యార్థులు దుర్గా అవతారంలో మహిషాసురిడిని వధించే తీరును ప్రదర్శించారు. ఈ ఘట్టం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం నాట్య ప్రదర్శన అబ్బురపరిచింది. కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినుల ప్రదర్శన

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **దేవర** పర్తిసాయి: **కలి** సత్యనారాయణ స్క్రీన్-1: **రామ్‌నగర్ బన్నీ** స్క్రీన్-2: **మత్తు వదలరా-2** వెంకటేశ్వర: **దక్షిణ** శ్రీ సత్య: **జెంటిల్‌మేన్** రామచంద్ర: **శ్వాగ్** షిర్డిసాయి: **సత్యం సుందరం**

అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **శ్వాగ్** స్క్రీన్-2: **దేవర**

అభివృద్ధి పనులకు పెద్దపీట



సమస్యలు వివరిస్తున్న ప్రజాప్రతినిధులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేయనున్నామని ఎంపీడీఓ జయప్రకాష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని మండలాధ్యక్షురాలు ఇసరపు పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.1.70 కోట్లు నిధులు వచ్చాయన్నారు. ఉపాధి హామీ పథకంలోనూ పనులు చేపట్టేందుకు అవకాశముందని వివరించారు. పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో విద్య, ఆరోగ్యం, రెవెన్యూ, వ్యవసాయ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు మొక్కలు నాటడమే తప్ప వాటిని సంరక్షించడం లేదని వెంకటనగరం సర్పంచి వంకా రమణ పేర్కొన్నారు. తమ గ్రామంలో పాఠశాల ఆవరణలో ఉన్న తుపాను రక్షిత భవనాలు శిథిలావస్థకు చేరాయన్నారు. వీటిని తొలగించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. మండల కాంప్లెక్సు ఆవరణలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని శ్రీరాంపురం సర్పంచి గారా కృష్ణప్రసాద్ కోరారు. జల్‌జీవన్ పనులు వేగవంతం చేయాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. జడ్పీటీసీ సభ్యుడు లంకా సూరిబాబు, వైస్ ఎంపీపీ డి.మాధవి, వర్మ, వై.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్‌పై విచారణకు డిమాండ్

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని చినతీనార్ల పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న లే అవుట్‌పై విచారణ చేయాలని గ్రామానికి చెందిన తెదేపా, జనసేన నాయకులు కోరారు. ఈ మేరకు వీరంతా తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తిని శనివారం కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వే నంబరు 145లో సుమారు తొమ్మిది ఎకరాల శ్మశాన భూమి ఉంటే, ఇందులో 3.5 ఎకరాలు గత ప్రభుత్వ హయాంలో జగనన్న ఇళ్ల నిర్మాణానికి కేటాయించారన్నారు. ఇందులో ఇళ్ల స్థలాలు పొందిన వారితోపాటు, ఇళ్లు కట్టిన వారి అర్హతలపై సర్వే చేయాలన్నారు. కొందరు ఇందులో స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేశారని ఆరోపించారు. చాలా మంది అనర్హులున్నారన్నారు. ఈ విషయాన్ని మంత్రి అనిత దృష్టికి తీసుకెళితే దీనిపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని గత సర్వేయర్‌ని కోరినా పట్టించుకోలేదన్నారు ఫిర్యాదు చేసిన వారిలో కంబాల కొర్లయ్య, గరికిన నూకరాజు, వాసుపల్లి సత్యం, కందాల నాగరాజు, చోడిపల్లి తాతీలు, పిక్కి మహేశ్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ సచివాలయంలో కలిశారు. ఎలమంచిలిలో మరిన్ని పరిశ్రమల రాకకు కృషి చేయాలని కోరారు. స్థానికులకు ఉపాధి కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెజ్‌లో ప్రమాదాల నివారణకు కావల్సిన భద్రతా చర్యలపై దృష్టి సారించాలన్నారు.



మంత్రి భరత్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఎలమంచిలి నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని మంత్రి నారా లోకేశ్‌ను తెదేపా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు కోరారు. శనివారం ఉండవల్లిలో మంత్రిని కలిశారు. సెజ్, ఎన్ఏఓబీ నిర్వాసితుల సమస్యలతోపాటు పూడిమడక మినీ ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, సెజ్ కంపెనీల్లో స్థానికులకు ఉపాధి, రోడ్ల విస్తరణ, తాగునీటి సమస్యలను మంత్రికి వివరించినట్లు ప్రగడ తెలిపారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున ఎక్కువ సభ్యత్వ నమోదు చేస్తామని తెలిపినట్లు చెప్పారు. ఎలమంచిలి నియోజకవర్గంలో పర్యటనకు ఆహ్వానించినట్లు కోరినట్లు తెలిపారు.



లోకేశ్‌తో ప్రగడ నాగేశ్వరరావు

ప్రజలను చైతన్యం చేయండి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రజలను చైతన్యవంతులను చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.చంద్రశేఖర్ అన్నారు. వారోత్సవాలు పురస్కరించుకుని శనివారం ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటవీశాఖ అధికారులు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. స్థానిక అటవీ అధికారి జి.అనిల్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్

సంప్రదాయాలను కొనసాగించడం బాధ్యత

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాచీన సంప్రదాయాలను భావితరాలకు అందించడం మన బాధ్యతని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శాస్త్రి పేర్కొన్నారు. నవరాత్రుల సందర్భంగా బాణాలను చేతబూని గ్రామంలో పాటలు పాడుతూ ప్రత్యేక వేషధారణలో తిరిగారు. తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ కనకారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22న ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల సాధన సదస్సు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 22న ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల సాధనకు రైతు సదస్సు నిర్వహిస్తున్నామని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కువీవీ ప్రసాద్ తెలిపారు. శనివారం నిర్వహించిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక రోటరీ హాలులో ఉత్తరాంధ్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామన్నారు. సుజల స్రవంతి పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఈ సదస్సుకు మోకా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకిరెడ్డి రాముడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి - 80085 74722
ఎలమంచిలి - 80085 74726
పాయకరావుపేట - 80085 74749

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

?: అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి రహదారిపై గోతులు పడ్డాయి. సమస్యను పరిష్కరించగలరు. – ప్రకాశరావు, అనకాపల్లి

✓: రహదారి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.
– చిరంజీవి, జీవీఎంసీ జోనల్ ఈఈ

మునగపాక, న్యూస్‌టుడే

?: ఉమ్మలాడ నివాసాల మధ్య ఉన్న విద్యుత్తు స్తంభాలు తుప్పుపట్టి విరిగిపోయే స్థితిలో ఉన్నాయి. వీటిని మార్చాలి. – మొల్లేటి గణేష్, స్థానికుడు.

✓: గ్రామం మధ్యలో దెబ్బతిన్న రెండు స్తంభాలను పరిశీలించాను. సోమవారానికి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తాం. – గోపి, ఏఈ

అలరించిన నాటికలు



మనస్విని నాటికలో ఓ సన్నివేశం

అనకాపల్లి, న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలలో భాగంగా సతకంపట్టు కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం ప్రదర్శించిన నాటికలు అలరించాయి. స్థానిక గౌరీ సంఘం మళ్ల జగన్నాథం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కర్రి రమేష్ మోమెరియల్ ఉభయ తెలుగురాష్ట్రాల స్థాయి నాటకోత్సవాలను సినీ నటులు, జబర్దస్త్ కళాకారులు సత్తిపండు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. డబ్బు కంటే మానవ సంబంధాలే ఎంతో ఉన్నతమైనవని తెలిపే 'మనస్విని' నాటిక అందరినీ ఆలోచింప చేసింది. తాడేపల్లి కళాకారులు ప్రదర్శించిన ఈ నాటికలో గంగోత్రి సాయి, సరోజ, స్వామి, నాగమణి, రంగనాయకులు నటించారు. రైతే రాజని, ఆడపిల్లలను బతికనిద్దాం కథాంశంతో సాగిన 'క్షేత్రం' నాటిక ఆకట్టుకుంది. గుంటూరు ఆరాధనా ఆర్ట్స్ కళాకారులు ప్రదర్శించారు.

రైతులకు పట్టాలు మంజూరు చేయండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: రైతులకు సాగు పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని జనసేన నాయకులు ఆర్డీఓ వి.వి.రమణకు విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి తదితరులు శనివారం ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఏళ్ల తరబడి భూములను సాగుచేసుకుంటున్న కొంగసింగి, పాత కృష్ణదేవిపేటల్లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు వాటిపై శాశ్వత హక్కు కల్పించేందుకు పట్టాదారుపాసు పుస్తకాలు అందజేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందుకు ఇసుక అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ నేతలు పంచాడ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, మహాగని, టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 81850 37777.

AUTO

VEHICLES FOR SALE

Creta 2016 Model Excellent Single Hand Maintenance Vehicle Fancy Number. Cont: 7013989329.

FOR SALE BOLERO DIESEL TANKER 2.2 Kl With New 2200 Ltrs Tank, New Preset & Printer Electronic, Digital Diesel Dispenser. PADMAKAR ✆ 9849126923

VEHICLES FOR SALE SVD ఎంటర్‌ప్రైజెస్, తుని వారి ఫైనాన్స్ సీజింగ్ వాహనములు అమ్మకమునకు సిద్ధంగా కలవు.
+ TATA 1512, TATA 1815
+ బడా దోస్త్-4 + TATA ACE-2
+ BREZZA + BALLENO
+ CELERIO + ECO
+ MAGIC EXPRESS
+ LEYLAND దోస్త్
వాహనములు కలవు. ఫైనాన్స్ సదుపాయం కలదు.
CONT: 95739 89475

VEHICLES WANTED

Nissan Evalia/ Ashok Leyland Stile Wanted to Buy any Model from Andhra/ Telangana. 9032479793/ 9440971785.

TWO WHEELER

2009 RE Bullet Thunder Bird 350CC For Sale. 35000KM Rs. 70000/- Ravi Ph: 9440615876

BUSINESS SERVICES

Become member in Flat Buyers Association to select best property to your eligibility @ Sagar Nagar. 9177755268.

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్ / ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులో తనఖా ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును మిగిలిన డబ్బు తక్షణమే ఇవ్వబడును. Spot Cash. ✆ 7075086333.

BUSINESS OFFER

Options Trading Business Opportunity. Work & Earn from Home. Online/ Offline Classes at UR Flexible Time Ct: 8885683745.

రెస్టారెంట్ అమ్మకం. పెందుర్తి (వయా అరకు రోడ్)లో మంచి రన్నింగ్ బిజినెస్‌లో ఉన్న మరియు అన్ని రకముల ఎక్విప్‌మెంట్ అమ్మకం. ✆ 7799234582, 9381863550.

RTC కాంప్లెక్స్ దగ్గరలో మంచి రన్నింగ్‌లోగల మెస్ వంట సామాగ్రి, ఫర్నీచర్‌తో సహా అద్దెకు ఇవ్వబడును. Ct: 9246615866.

FOR SALE

Good Running Bakery And Italian Restaurant with Equipment & Staff is for Sale. Kottapalem & Sujathanagar. ✆ 7989611499.

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

Stock Clearance Sale 50% Off Colour / Brown Craft Paper Bags Stock Clearance sale. Contact: 9966389387.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

uPVC Windows & Doors SERVICE Contact: 7901234345

మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీళ్ల బోర్ నుండి గృహప్రవేశం వరకు. సీలింగ్, పుట్టి చ॥అ॥ రూ.1850/- లే అవుట్స్ & అపార్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ కొరకు సైట్స్ కావలెను. ✆ 9705585003.

BNR బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ అతి తక్కువ రేటులో నాణ్యమైన మెటీరియల్‌తో మెటీరియల్ కాంట్రాక్టులు చేయబడును. సంప్రదించండి: 9603627999.

ARCHITECT & ENGINEERS

Krishi Engineers, Civil Construction Contracts in MVP Colony having 34 Years of Experience. Call Save Soil Sarma. ✆ 9848139088.

WATER PROOFING

27 సం॥ Exp. తో బాత్‌రూమ్ టైల్స్ తీయకుండా, తేమ, శ్లాబ్‌లీకేజ్, వాల్‌క్రాక్స్, ప్రెజర్ గ్రౌటింగ్ అన్ని లీకేజీలు, చెదలు, బొద్దింకలు పెస్ట్‌కంట్రోల్ గ్యారంటీతో. ✆ 9676276693.

లైఫ్ టైమ్/లాంగ్ టైమ్. అన్నిరకాల శ్లాబులకు హీట్ ప్రూఫ్ & లీక్ ప్రూఫ్ ట్రీట్‌మెంట్ కలదు. శ్లాబ్ జాయింట్స్ & క్రాక్స్, బాత్‌రూమ్, సీపేజ్ లీక్స్, వాటర్ ట్యాంక్స్, రెయిన్ వాటర్ లీక్స్ మొ॥ వాటికి ISO సర్టిఫైడ్ & 33 సం॥ అనుభవం ఉన్న సంఘమిత్ర బిల్డింగ్ డాక్టర్ తో రూట్ ట్రీట్‌మెంట్ చేయించుకోండి. ఫోన్: 0891-2767676, 9393900900

EDUCATION

పారామెడికల్ డిప్లమో కోర్సులకు అడ్మిషన్ చివరి అవకాశం సద్వినియోగం చేసుకోండి పరీక్షలు AMC, VSP లో జరుగును. కోర్సులు DMLT, DMIT, DMSM O.T., DMPHA (M) లాస్ట్ డేట్ 7-10-24. ✆ 8019512349.

Wanted to get Authorised Training Centre of JNNYCCET for Fire Safety. Hotel Management, Computer & Beautician Courses? Contact: Prasad 8919058186. www.jnnyc-cet.org

COACHING CENTRES

Learn German Language Online/ Offline for Students & Working Professionals with Free Career Guidance. Ph.: 7995881671.

ACCOUNTS

Learn GST, TDS, TCS, ESI, EPF Online returns in 8 Sundays from OCT 27th in offline & online classes. Ph: 9292959527

HOME TUITIONS

IIT-JEE Maths Home Tui / Tui (Exp. 15 Yrs) 6th, 10th, Inter, +1, +2 Engg. Maths (Mains +Advance + Material + PYQ) by (G.M.) Lady Fac. Ct: 7989090341.

FINANCIAL SERVICES

ప్రముఖ బ్యాంకులో ప్రోపర్టీలోన్స్ (అగ్రికల్చర్ ల్యాండ్, ఖాళీ స్థలం, బిల్డింగ్ మార్టిగేజ్, రేకుల షెడ్డు, కమర్షియల్ ప్రాపర్టీ) DSA కోడ్ కలదు. T&C అప్లై. ✆ 85005 58766.

WANTED

మధురవాడ ఏరియాలో జరుగుతున్న మా కన్‌స్ట్రక్షన్ బిజినెస్‌కి 20 లక్షలు నుండి 50 లక్షలు పెట్టుబడి పెట్టగల ఇన్వెస్టర్స్ (or) వడ్డీకి (36%) ఇవ్వగలవారు కావలెను. ✆ 9966273339.

FURNITURE & FURNISHING

FURNITURE FOR SALE

Exhibition cum Sale of Saharanpur Furniture in Teak Wood with 50% Discount at Golden Handicrafts, Marripalem VUDA Layout. ✆ 9948088750.

HEALTH & CARE

మానసిక డిప్రెషన్ నిద్రలేమి అనవసర ఆలోచనలు మత్తు వ్యసనాలు సెక్స్ సమస్యలుకి పరిష్కారం Mind Power జగదాంబ Jn. లేపాక్షి పక్కన. ఫోన్ : 8885555513.

HOME NEEDS

INTERIOR DECORATORS

Pykon Infra, World Class Interiors & Construction. Personalized Designs Expert Team. Affordable, Luxury, 3D View. 9177744034.

ఫ్లైవుడ్+ డకాల్‌మెట్ మాడ్యులర్ కిచెన్, బెడ్ రూమ్ కబోర్డ్స్, టీవీ యూనిట్, ఆఫీసు, బ్యాంకులకు, స్కూల్స్, కాలేజీలకు నాణ్యంగా ఇంటీరియర్స్ చేయబడును. ✆ 8500717108.

INDUSTRY

Melamine Powder & Crockery Plant Aluminum Pesticide Bottle & Capacitor Can Plant for Sale. Sales across Five States. Ph: 9032123315, 9391032091.

UPVC Interiors Equipment Latest Technology, Sq.Y 120x80 with Boundary wall at L.Kota Jn., VSP to Aruku Rd., for Lease. C: 9704241999, 8500900790, 9333173333.

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్స్, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

MARRIAGE SERVICES

FUNCTION HALLS

For All Functions & AC Rooms very good Ambience & Less Price at Dorathota, Siva Rama Gardens, Vizag. 7995881655.

PERSONAL CLASSIFIEDS

MISSING

DOCUMENT MISSING I, Mrs.Adyasha Parida, W/o Mr.N. Sandeep, resident of D.No.HIG-I-51, Sagar Nagar, VUDA Layout, Visakhapatnam–530045 has lost my original Sale Deed Document bearing No.6075/2017 Dt: 1st December, 2017 while I was travelling from Sub-Registrar Office, Madhurawada to Kommadi on 16th September, 2024. If anybody finds, please contact me. My contact Mobile No : 70323 19999

PEOPLE CARE

OLD AGE HOME

K.R.R. Oldage Homes మంచాన ఉన్న వృద్ధులకై ప్రత్యేక శ్రద్ధ, వైద్యసదుపాయం కూడా కల్పించబడును. # సాగర్‌నగర్, MVP కాలనీ ✆ 9000100003, 7416100003.

మదర్ & ఫాదర్ హోమ్ నర్సింగ్ సర్వీసెస్. గురుద్వారా! వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సర్వీసు చేయుటకు కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులను మీ ఇంటి వద్దకే పంపించబడును. ✆ 7794948777.

REAL ESTATE

GENERAL

PLOTS FOR DEVELOPMENT VUDA Approved 600 and 800 sq yds plots for Development at GAJUWAKA Behind PEDAGANTYADA. గాజువాక లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సదుపాయంతో VUDA ఇళ్ళ స్థలాలు 600 / 800చ.గ. డెవలప్‌మెంట్ కు మాత్రమే. వెంటనే సంప్రదించండి ✆ 9848197197, 9346377999

REAL ESTATE SERVICES WE DEAL WITH BUYING AND SELLING PLOTS. OUR TRUSTED BUILDERS ARE ALSO SEEKING DEVELOPMENT SITES FOR UPCOMING PROJECTS. 220 Sq.yds OLD BUILDING FOR SALE AT DAIRY FARM IN 20 FEET ROAD. OLD & NEW FLATS AVAILABLE FOR SALE. CONTACT US FOR ALL KINDS OF REAL ESTATE SERVICES



Granite / Tiles Flooring
with Internal Automatic Lift, at Leelamahal Road, Behind Dolphin Hotel, Vizag
9810233080, 9985752969

LEASE/ SALE

KURMANNAPALEM

4 BHK Independent Villa facing North East (2 Side Facing) Gated Community Sivajinagar, Kurmannapalem Beside, Aganampudi Toll Gate ✆ 9337822250, 9849967174.

GENERAL

Sale / Long Lease. 1500 SFt. Building Adjacent to National Highway at Anandapuram Junction Best Suitable for Wine Shops/ Bars/ Godowns/ Guest House. Con: 9908211899.

TO LET

BEACH ROAD

3BHK E/F 2750 Sft. Flat Air Conditioned with open Modular Kitchen & 2 Car Covered Parking at Kirlampudi Layout, Nr. Beach Rd. 9848522169.

2BHK 950 Sft 2nd Floor Car Parking, Lift RK Beach Road, Sea View, Primer Area Only for Families. ✆ 8619025371/ 9829666141.

Vizag, RK Beach: E/F, Sea View, 2nd Floor Corner, Fully Furnished 3BHK (1750 S.Ft) Flat Rent. ✆ 91009 07236.

MADHURAWADA

Office / Residencial Space 3BHK - 2000 Sft. 2nd Floor and Milk Parlour is for Rent / Lease Nr. Stadium P.M. Palem ✆ 9989992051.

1700 sft 2BHK flat (602) @ Altious with ACs, sofas, beds etc midilapuri colony Madhurawada Ph. 9440156619

MADDILAPALEM

3BHK Flat In Pithapuram Colony. Semi-Furnished With Wardrobes. Lift, Carpark. Families Only. Ph: 9885150304

SEETHAMMADHARA

Office 2400 SFT Big Hall 3BHK 2nd Floor INDP. BLDG Behind Gurudwar Seethamadhara. Ph: 9177126294

SUJATHANAGAR

LEASE/RENT
COMMERCIAL SPACE Independent House in 200 Sqyds, GF-1000 Sft, FF-1000Sft Total: 2000Sft @ SUJATHANAGAR, Chinamushidiwada. Suitable for Office/ Finance, Polyclinic & Extra
✆ 9652718718 9866070492

YENDADA

2100 Sft. 5 Bed Roomed Duplex for Residential / Guest House / Office for Rent with Car Park, Visalaxi nagar Ph: 9493026234, 7569918731.

GENERAL

7500 Sq.Ft. of Space for Rent with Lift Facility. North Facing New State Bank Line Road, Narsipatnam. Ph.: 9000056964.

3 BHK East facing Deluxe Apartment Flat No: G-5, A-Block Fortune Heights Gated Community, Sivajinagar, Aganampudi. ✆ 9866146944.

To-Let Commercial Building - G+2 Floors - 7500 Sft. For Rent, D-Block, Autonagar, Gajuwaka, Visakhapatnam. Ph: 7306539080.

COMMERCIAL

AKKAYYAPALEM

COMMERCIAL SPACE FOR RENT
1510 Sft. 1st Floor, East Facing, Plug & Play at Narasimha Nagar Highway Facing.
✆9296159779

JAGADAMBA

Tolet / Long Lease Commercial Office Space 2000Sft 1st Floor Pidaparthivari St., Dabagardens, Contact: 9299003132/ 9886647426.

KOTHAVALASA

కొత్తవలస APSRTC బస్‌స్టాండ్‌ని ఆనుకొని 1 ఎకరా కమర్షియల్ ల్యాండ్ లాంగ్ లీజుకి ఇవ్వబడును. వైజాగ్ - అరకు రోడ్డు వెంపా(160x270 Sft) ✆ 7086668888, 8332900777.

MADHURAWADA

1500 Sft. Commercial Space in Madhurawada, Sampath Nagar Open Hall. Attached Toilet Space for Office Work Spaces, Banks, Boutiques, Godowns, Play School. etc. ✆ 9393102487.

Commercial Space for Rent, 2000 Sft. Hall, 1st Floor, 100 Ft. Road Facing, Midhilapuri Colony, Kushi Jn., Madhurawada. ✆ 9502782988.

1500 Sft. Office/ Godown Space for Rent. Near PM Palem 2nd Bus Stop (Beside Raju School). Cont.: 9246770977.

MVP COLONY

1200 Sft 3 BHK (1st Floor) for Offices, Clinics etc for Rent at Sector-2, MVP Colony Prime area Main Road, Nearby NH-16. 9966117014.

MADDILAPALEM

Commercial Property for Lease/ Rent Cellar Plus 5 Floors Each Floor 7000Sft Building with 70 AC Rooms Halls in 2 Floors at Maddilapalem. For any Business Corporate Companies. ✆ 9603766669.

N A D

Commercial Space for Rent 1500 Sft. in 1st Floor at Kakaninagar, Beside Kakaninagar Bus Stop. Cont.: 9246676722/ 6281168165.

SIRIPURAM

Luxury Office Space ready to occupy 500 Sft. with Interiors near Ramatalkies, VSP. Cont: 9000810055.

GENERAL

1500 Sq.ft. Commercial Space 4th Floor of Tycoon Hotels Building, VIP Road for Office/ Companies. 9949658428, 9866036817.

Commercial space for Rent for Offices in First Floor 43-20-13/1, Venkataraj Nagar, Dondaparthy, VSP. 8121666456, 8885301999.

4,500 S.Ft Commercial Space for Lease or Partnership Basis Provided Good Project. Call: 83748 16236.

విశాఖపట్టణం సీతమ్మధారలో నూతనంగా ప్రారంభిస్తున్న Traditional Business Center లో కాఫీ - చాయ్, స్వీట్లు, ఐస్ క్రీమ్‌లు, ఊరగాయలు & పొడులు, చాట్ తదితర Food Stalls మరియు ఆయుర్వేదం, మిల్లెట్స్, ఖాదీ, అలంకార వస్తువులు, జూట్ బ్యాగ్‌లు మొదలగు భారతీయ సంప్రదాయక వ్యాపారాలకు Stalls నెలవారీ అద్దెకు కలవు. 7658911291.

SECOND SALE

Sell & Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty & Co., Nehru Bazar, DWK. ✆ 0891-2798616, 2563759.

JOBS

Wanted Executives M/F Construction Company at PM Palem, any Degree, Age: 30. Salary + High Incentives. No Field work. ✆ 8328292860.

Wanted Office Staff at Seethammadhara Branch. 1.Team Manager-3, 2.Sales Co-Ordinators-8, 3.Relationship Managers:2, Age above: 30 Years. Cont.: 9550305699, 8885297297.

Marketing Manager (F). Web Developer, Accountant & Office Boy for Global Shipping East Point Colony. ✆ 9391472599. galileegeneral@gmail.com

Reputed Life Insurance Company. Looking for Full Time Employees. Salary upto 6.5 L PA + Incentive. Contact: 7989494916.

An Estd, Construction Co. Require Tally Operator (for Shop Accounts) with previous experience. ✆ 9849369670, 9959971100.

Wanted Collection Executives Team Leaders Telecallers, Salary From 15K-25K Shivthmika Associates, Akkayyapalem. ✆ 08912731234.

Wanted Accountants Electricians, Rod Benders, Centering Workers For Construction Company. Contact: 8008014447.

Wanted ITI Electricians to work at Visakhapatnam. Vehicle and Android Phone must. Contact ✆ 9000123600.

Wanted Field Executives for Banking Collections. Good Salary+ Incentives at Anakapalli. 10AM to 6PM. Contact: 7901333864 (W), 7702901483.

Wanted TATA-ACE Drivers & Courier Pick-up Boys for International Couriers @ Dwarakanagar, Vizag. Cont.: 9291901303.

Wanted Drama Teacher. Call: 7207108219, 8179032108.

Job Openings @ Parawada 1. Accountant with 4-5 years of experience in Manufacturing Industry with knowledge in Filling GST & Books Maintaining & Tally. 2. Autocad 0-3 years experience in Manufacturing Industry Interested candidates can send CV to Email: info@neotericengineers.com. Contact Nos. 7675955234, 9700373507.

Wanted Business Development Manager. Atleast 3 to 5 yrs of colleges / educational marketing experience required. Lesser experience can apply for Business Development Executive. Salary negotiable. Interested candidates contact Oaks Overseas Educational Consultancy, Vizag. WhatsApp your latest CV with a cover letter to 9849025444 or 7382700710 to schedule an interview.

Wanted Collection Executives Team Leaders, Telecallers, Salary from 15K - 25K Shivthmika Associates, Akkayyapalem. 9441045556.

Wanted Part Time DTP Operator (Male /Female), Dwarakanagar, 4th Lane, Visakhapatnam-16. Contact: 9059131444.

WANTED
WANTED SITE ENGINEER
Qulf: B.Tech / Diploma
Exp: 4-10 years Exp.
CV to Mail ID: srirajasriconstructions@gmail.com
CONTACT: 9000772798

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. Rtd. ఎంప్లాయిస్ హౌస్‌వైవ్స్‌కి ప్రాధాన్యత ఇవ్వబడును. Fixed Salary + కమీషన్ ఇవ్వబడును. Ct: 8885866999.

వైజాగ్, VZM, SKLM జిల్లాలో Govt. రెసిడెన్షియల్స్, స్కూల్స్‌లలో కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేయుటకు స్టాఫ్ నర్స్‌లు కావలెను. B.Sc నర్సింగ్, GNM, ANM, MLT, DMLT, MNO, FNO, BDM- ఫార్మసీ కావలెను. జీతం: 17- 35 వేలు, ✆ 7396397444, 9160002280.

మా బ్యాంకింగ్ రిటైల్ Ass. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్- 20, టెలికాలర్స్- 30, ప్రాసెసింగ్ మేనేజర్స్- 20, బ్రాంచి మేనేజర్స్- 5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ వ॥ 23 సం॥లోపు M/F కావలెను. జీతం: 20K-30K, భోజన, వసతి కలదు. ఫోన్ 8639843342.

MVP కాలనీలో గల ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ మాస్టర్ (Non Veg) మరియు వెయిటర్స్ కావలెను. సెల్: 6301169467, 9063305679.

Wanted ఆక్వాసేఫ్ వాటర్ ఫిల్టర్ స్టోర్స్‌లో ఫ్రీ టెక్నికల్ ట్రైనింగ్ & జాబ్స్, 10th to డిగ్రీ, Age: 18-30, Male only, ఫ్రీ రూమ్, జీతం: 10-15 వేలు. Ph.: 9985851237. గాజువాక.

ప్రముఖ సర్జికల్ షాపులో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం, 2 వీలర్ కలవారికి ప్రాధాన్యత. Q: ఇంటర్, డిగ్రీ. 9246643899/ 9246632097.

పెందుర్తిలో వర్క్ చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. ఆటో డ్రైవింగ్, సేల్స్‌మేన్ అనుభవంతో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండవలెను. సెల్: 8143534928.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ఫ్లెక్సీబోర్డ్స్ షాపులో (డైమండ్ పార్క్) హెల్పర్స్ కావలెను. జీతం: 10 నుండి 12 వేలు ఇవ్వబడును. ఆసక్తిగలవారు వెంటనే సంప్ర॥ 9640400009, 7207722727.

ఇంట్లో పనిచేయుటకు భార్యభర్తలు మరియు వంట చేయుటకు వంటమనిషి (స్త్రీ) కావలెను. వివరాలకు సంప్రదించండి. ✆ 9849092522.

Cooks, Marketing, Delivery, Sales Boys కావలెను. అచ్యుతాపురంలో కంపెనీలకు మీల్స్ & టిఫిన్స్ పంపుటకు, స్కిల్స్ బట్టి జీతం (11-20 వేలు) + బోనస్ + మంచి వసతి + భోజనం ✆ 7702565000.

సెక్యూరిటీ గార్డులు, లేడీ గార్డ్స్, సెక్యూరిటీ ఆఫీసర్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. ఫోన్: 6301773955.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ను / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను/ పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28899, 96406 48899.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు *రిసెప్షనిస్ట్ (Female) *అకౌంటెంట్ *సైట్ ఇంజినీర్ మరియు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. Contact: 7997996780.

పోర్టులో సెక్యూరిటీ గార్డులు, ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 18-20 వేలు. అర్హత: 10th, RSR, జిల్లా కోర్టు నుంచి జగదాంబ రోడ్డులో, ఓల్డ్ విమల్ షోరూమ్‌పై 3వ ఫ్లోర్, వైజాగ్. ✆ 7306582829.

ప్రముఖ సంస్థకు వైజాగ్ బ్రాంచ్‌లో Age: 40 సం॥లు పైబడి వర్క్ చేయుటకు బ్రాంచ్ మేనేజర్స్ (Rtd.) కావలెను. గృహిణులు కూడా అర్హులు (డిగ్రీ), (Rtd. Emply కి ప్రత్యేక ప్యాకేజీ కలదు). ✆ 93980 33529.

Join as LIC Agent/ Advisor. మీ కలలు నిజం అవ్వాలంటే అదనపు ఆదాయం కావాలి. అది LIC ద్వారా నెరవేరుతుంది. కమీషన్ & నెలకు రూ. 6,000/- స్టయిపెండ్. ✆ 9848017499.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది (స్త్రీ/పు) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. లక్ష్మి 9110535020, 9291442753.

మర్రిపాలెం ఉడా లేఅవుట్ వద్ద హౌస్ కీపింగ్/ ఇంటిపని చేయుటకు 30 సం॥లోపు ఆడవారు కావలెను. జీతం నెలకి 15,000/- Ph.: 8500367968.

వంటపని, ఇంటిపని, తడిగుడ్డ, బాత్రూమ్ క్లీనింగ్ చేయడానికి ఆడవారు కావలెను. Opp. ఓల్డ్ ఈనాడు, సీతమ్మధార, వైజాగ్. 7842672506.

గాజువాకలో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ మరియు రిసెప్షనిస్ట్ (Female) కావలెను. సంప్రదించండి. ✆ 9912299555.

పూర్తిగా శాకాహారం వండుటకు వంటమనిషి కావలెను. బ్రాహ్మణులకు ప్రాధాన్యత @ ఎండాడ. ✆ 8179032108, 7207108219.

ఇమేజ్ ఇన్ ఇంటీరియర్‌లో హౌస్‌కీపింగ్ పనిచేయుటకు మహిళలు కావలెను. రామాటాకీస్ ప్రక్కన, టైమింగ్స్ ఉ॥ 9:30 నుండి సా॥ 6:30 వరకు సంప్ర: 8712945357

SBI Group Company Required Female Tele Callers on Salary Basis Qul: Inter and above Ph: 7893451314.

Phonepe కంపెనీలో పనిచేయుటకు ఉమ్మడి విశాఖలో మండల వారీగా బిజినెస్ ప్రమోటర్స్ కావలెను. జీతం 12 నుండి 15K. Call: 7093851439, 9963045222.

ఇండిపెండెంట్ హౌస్‌లో పనిచేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలీతో కావలెను. మంచి జీతం, వసతి ఇవ్వబడును. విశాఖపట్నం. Ph: 9391039668.

E-Kart నందు పనిచేయుటకు అర్జెంటుగా Male/ Female కావలెను. Qly: Inter, Any డిగ్రీ. Salary 14,500/- Online are Available. Cell: 9666275640, 9949587115.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

DTP ఆపరేటర్ కావలెను. పేజ్‌మేకర్, ఫొటోషాప్‌లో అనుభవం కలిగి, ప్రింటింగ్ ప్రెస్‌లో అనుభవం, డిగ్రీ చదివి, తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి, పేపర్ రేట్స్ చెప్పగలిగి ఉండాలి. Ph: 9390726345, 7799333956.

వైజాగ్‌లోని ప్రముఖ శ్రీడోర్స్ కంపెనీ నందు డోర్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన యువకులు కావలెను. సంప్ర: 95423 86899.

వైజాగ్‌లో రెస్టారెంట్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ సొంత బండి కలవారు కావలెను. ఆసక్తిగలవారు 7658911291.

ఇంట్లో ఉండిపోయి ఇంటిపని, వంటపని చేయడానికి స్త్రీలు కావలెను. వయస్సు:18 నుంచి 45, జీతం:- 15000 రూ. నుంచి 18000 వరకు జాబ్: విశాఖపట్నం ✆ 8897992292, 9398258544.

ఉద్యోగం అవసరం ఉందా? బిసిలెరి/ సోడా డిస్ట్రిబ్యూటర్ వద్ద చేయుటకు (1 Town & GWK) (P/T టైం) 4/3 వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు (పర్కింగ్ పార్ట్‌నర్) & డెలివరీ బాయ్స్. జీతం: 15K. ✆ 9502720999.

సెక్యూరిటీ గార్డ్స్ జీతం 11000, మధురవాడలో కూర్మన్నపాలెంలో ఆఫీస్ బాయ్ & ప్యాకింగ్ హెల్పర్ 10,000, 4 week of PF, ESI బజాజ్ షోరూం ఫీల్డ్ మేనేజర్ VSP కావలెను. 96763 92502, 80744 44019.

అర్జెంటుగా కావలెను. బోయ్స్ హాస్టల్ మెస్‌లో ఉండి పనిచేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలీ, హౌస్‌కీపింగ్‌కు స్త్రీలు/పురుషులు, అసిస్టెంట్ కుక్, కటింగ్ మాస్టర్. భో+వసతి కలదు. ✆ 9618585440.

సుజాతనగర్ సైకిల్ జోన్‌లో వర్క్ చేయుటకు సేల్స్‌మెన్ కావలెను. అనుభవం కలిగి పరిసర ప్రాంతాలలో ఉన్నవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. 7013861403.

WANTED
M.Sc Agriculture
Post Graduates in
❖ Entomology
❖ Plant Pathology
❖ Agronomy
❖ Weed Science
For Export Inspections.
Salary: Rs. 35000 to 40000 /-
Placement in Vizag
Apply to : rightjobs2016@gmail.com
No: 402, 3rd Floor, D.No:26-15-25, Aarif Karthikeya Apartments, Town Kotha Road, Vizag - 530001

WANTED
▸ Project Manager
▸ Civil Engineer
▸ Civil Supervisor
B.E/ B.Tech/ Diploma With Relevant Exp in Railway Projects
Koneru Constructions Pvt.Ltd. Patamata, Vijayawada-8
Cell/Whatsapp: 93900 40925
koneruconstructionspvtltd@gmail.com

WANTED JOB

వైజాగ్‌లో ప్రముఖ యాడ్ ఏజెన్సీ అయిన శ్రీ విష్ణు మీడియా నందు యాడ్ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి సొంత టూ వీలర్ కల్గిన యువకులు కావలెను. అడ్వర్‌టైజింగ్ రంగంలో అనుభవం కలవారికి ప్రాధాన్యత. సంప్ర: 9603722277.

MARKETING/ SALES

Marketing Officer Vacancy A renowned Residential school in Madhurawada invites applications for marketing officers Eligibility • 2+ yrs marketing exp (edu sector pref) • Own bike & valid license • Excellent communication skills Email. pvdlakshmi@yahoo.co.in Contact: 97000 09191

FACULTY/ TEACHERS

Home Tution Teacher (Female) for 9th Class (CBSE) 3 Hrs., Exp. All Subjects. Mor-1 Hrs. & EVN -2 Hrs. at Seethammadhara. Cont: 9912415953.

Wanted Qualified Teachers for Telugu, Hindi, English & Physics from (VIII-X) English, Maths & EVS for (LKG-IV) Little Garden School, Town Kotha Road, VSP-1. ✆ 9848697336, 8639566285.

Teacher Jobs for Primary School Please Contact Female Only Sai Master Teacher Training Institute Gajuwaka / Kurmannapalem ✆ 8074051381.

DRIVERS

JCB and Tractor Driver required for local construction Company. Contact Cell: 9000810055.

పరవాడలో ఉన్న ప్లాస్టిక్ కంపెనీలో పనిచేయుటకు హెవీ & లైట్ డ్రైవర్స్ కావలెను. జీతం 16-13 వేలు. సంప్ర॥ 8639012986, 7780514606, 8555800994.

BPO/ CALL CENTER

Need a Sales/ Telecaller Job in banking. we give training and provide job. For more details call us: 9010226123

MEDICAL

Wanted Experienced Duty Doctors Who Are Willing to Place A Clinic in A Medical Shop. Minimum 3 Days a Week in Gopalapatnam. Min Qlf: Specialisation. ✆ 8639908059.

కావలెను
BAMS చేసిన ఆయుర్వేద డాక్టర్
మరియు కనీసం ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లీషు మీడియం చదివిన
స్త్రీ, పురుషులు అసిస్టెంట్లు
విశాఖపట్నం లో కావలెను.
9941830999

TOURS AND TRAVELS

ISKCON
SAGAR NAGAR, VIZAG.
Organising Spiritual Tour to Mathura, Vrindavan, Jaipur and Thirty Spiritual Places. if you are interested Contact
94417 92704 97053 24442

కాశీ, కామాఖ్య+గంగాసాగర్ నవద్వారకలు, దివ్యదేశాలు నేపాల్ + ముక్తినాథ్, కేరళ+శబరి, కర్ణాటక, తెలంగాణ & ఆంధ్రా టూర్స్. సాయిచరణ్ ✆ 93983 36779.

K.S.N. శర్మ టూర్స్, కాశీరామేశ్వరం, కాశీసంపూర్ణయాత్ర మరియు త్రివేణి సంగమం. యాత్ర బయలుదేరు తేదీ: 17-1-2025. Cont: 9440367464, 9948715355.

TOUR OPERATORS


పూరి- కోణార్క్ యాత్ర- 7/10-3 రో॥- 8 రా॥- గిరిజాదేవి (శక్తి పీఠం)- చిలకా సరస్సు- లింగరాజ్ టెంపుల్- సాక్షి గోపాల్- భువనేశ్వరి ట్రావెల్స్. Ph: 9849656525, 8121556525.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల



మంత్రి దుర్గేష్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

చింతలపూడిని పర్యటక ప్రాంతంగా గుర్తించాలి

కె.కోటపాడు, దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి మండలంలోని చింతలపూడి పరిసరాలను పర్యటక ప్రాంతంగా గుర్తించాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కోరారు. విశాఖపట్నంలో శనివారం పర్యటక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. చింతలపూడిని పర్యటక హబ్‌లో చేరుస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: **జోకర్ ఫోలి అడు, కలి, సత్యం సుందరం,** ఆడి2: **స్వాగ్** ఆడి3: **దేవర,** ఆది4: **దేవర, సత్యం సుందరం** రాజు:**శ్వాగ్,** బంగార్రాజు: **దేవర**
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: **సత్యం సుందరం,** సాయిలక్ష్మి: **శ్వాగ్,** పూర్ణ: **దేవర**

అవీ ఇవీ

బాల కార్మికులతో పనిచేయిస్తే చర్యలు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: బాల కార్మికులను వ్యాపారాలు, పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని చోడవరం సహాయ కార్మిక శాఖాధికారి వి.సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా శనివారం దుకాణాల్లో తనిఖీలు చేశారు. దుస్తుల దుకాణంలో పనిచేస్తున్న ఓ మహిళకు జీతం తక్కువగా చెల్లిస్తున్నారు, మరో దుకాణంలో పనిచేస్తున్న కార్మికుడికి తక్కువ జీతం ఇస్తుండటంతో యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

ఇసుక సమస్యపై నిరసనకు సిద్ధం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నంలో ఇసుక సమస్యను పక్షం రోజుల్లోగా పరిష్కరించకుంటే ఈ నెల 21న శాంతియుతంగా నిరసన ర్యాలీ చేపడతామని మాజీ ఎమ్మెల్యే గణేష్ పేర్కొన్నారు. వైకాపా నాయకులతో కలిసి శనివారం సబ్ కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన ఆర్డీవో రమణకు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, వైకాపా కౌన్సిలర్లు వెంట ఉన్నారు.

జిల్లా అధ్యక్షుడి నియామకం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నేతల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జడ శ్రావణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం

గొలుగొండ, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఉద్యమాలతోనే పరిష్కారమవుతాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అడిగర్ల రాజు పేర్కొన్నారు. గదబపాలెంలో మైదాన గిరిజన సంఘ నాయకులతో శనివారం సమావేశమయ్యారు. ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడలో సీపీఎం మహాసభ ఆ పార్టీ జిల్లా పరిశీలకుడు నాయనబాబు అధ్యక్షతన శనివారం జరిగింది. ఆయనతోపాటు నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అర్హులందరికీ పింఛన్లు, ఇళ్ల స్థలాల మంజూరు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు జీతాల చెల్లింపు, భూముల రీసర్వేలో తప్పులను సరిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. యర్రా దేముడు, రొంగలి ముత్యాలనాయుడు, ఈర్లె నాయుడుబాబు పాల్గొన్నారు.

అనర్హులను తొలగించాలి

గొలుగొండ, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో వందలాది మంది అనర్హులకు సామాజిక పింఛన్లు మంజూరయ్యాయని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.శ్రీకాంత్ ఆరోపించారు. గొలుగొండలో శనివారం మాట్లాడుతూ.. ఆధార్ కార్డులో వయసును మార్పించి అనేక మంది అక్రమంగా పింఛను పొందుతున్నారన్నారు. సర్వే చేసి అనర్హులందరి పేర్లు తొలగించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

దోమ తెరల పంపిణీ

రావికమతం, న్యూస్‌టుడే: కొత్త కొట్నాబిల్లి పంచాయతీలోని గిరిజన గ్రామాల్లో శనివారం దోమతెరల పంపిణీ జరిగింది. కొత్త కొట్నాబిల్లి, రామన్నదొరపాలెం, కె.గదబపాలెం గ్రామాల్లో వంద ఇళ్లకు కొత్తకోట పీహెచ్‌సీ నుంచి దోమతెరలు వచ్చాయి. వీటిని తెదేపా నాయకులు రాములు, విశ్రాంత వీఆర్వో అప్పారావు అందజేశారు. సచివాలయ వీఆర్వో గణేష్, అప్పలరాజు, కన్నబాబు, ఏఎన్ఎం, ఆశా వర్కరు పాల్గొన్నారు.

పందుల తరలింపునకు చర్యలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రెండు రోజుల్లో పందుల తరలింపునకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సురేంద్ర పట్టణంలోని పెంపకందారులను శనివారం ఆదేశించారు. స్థానికుల నుంచి ఫిర్యాదులొస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వరి పొలాలను పందులు నాశనం చేస్తున్నాయని మాజీ కౌన్సిలర్ రెడ్డి అప్పలనాయుడు సహా పలువురు రైతులు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పెంపకందారులకు కార్యాలయానికి పిలిచి హెచ్చరించారు.

ఆసుపత్రిలో.. నాడి పట్టే వారేరి?

చక్కెర కర్మాగారంలో అందని వైద్య సేవలు



కర్మాగారం ఆసుపత్రి

చోడవరం, న్యూస్‌టుడే

సహకార రంగంలోని నాలుగు చక్కెర కర్మాగారాల్లో గోవాడ సుగర్స్ ఒకటి. మిగతా మూడు మూతపడగా.. ఇది మనుగడలోనే ఉంది. కార్మికులు, కర్షకులకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు దశాబ్దాల కిందటే ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. వైద్యుడు, కాంపౌండర్, నర్సు, అటెండర్ విధుల్లో ఉండేవారు. నాలుగేళ్ల కిందట ఇక్కడి వైద్యుడు ఎస్.రాజేష్ ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో చోడవరం ఆసుపత్రి వైద్యాధికారి హరిబాబుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పూర్తి స్థాయిలో నియమించకపోవడంతో కొన్నాళ్లకు ఆయన తప్పుకొన్నారు.

'సారూ.. కర్మాగారంలో ఆసుపత్రి ఉంది. ఏం లాభం. వైద్యుడు అందుబాటులో ఉండడు. మందులుండవు. నాడి పట్టి చూసి మందులిచ్చేలా చూడండి బాబూ' అంటూ గోవాడ సుగర్స్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుడు పొట్నూరి అప్పలరాజు కర్మాగారం ఎండీ సన్యాసినాయుడు ఎదుట ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుకు ఇటీవల విన్నవించారు.



వైద్యుడిని నియమించాలి: కర్మాగారం ఆసుపత్రికి పూర్తి స్థాయిలో వైద్యుడిని నియమించాలి. గానుగాట కాలం త్వరలోనే ప్రారంభం కానుంది. కార్మికులు, రైతులకు వైద్య సేవలు అందించడంతోపాటు మందుల నిల్వలు ఉండేలా యాజమాన్యం దృష్టి సారించాలి. గతంలో పశువులకు వైద్యం చేసేందుకు పశువైద్యుడు ఉండేవారు. ఆ సేవలనూ నిలిపివేశారు.

– శరగడం రామునాయుడు, కార్మిక సంఘ నాయకుడు

1245 మంది కార్మికులు

కర్మాగారంలో శాశ్వత, రోజువారీ, ఓచర్ పేమెంట్ ప్రాతిపదికన పనిచేసేవారు, గుత్తేదారు కింద పనిచేసే ఒప్పంద కార్మికులు 1245 మంది వరకు ఉన్నారు. గానుగాట కాలంలో చెరకు సరఫరా చేసే రైతులు అస్వస్థతకు గురైతే వైద్య సేవలు పొందేవారు. కార్మికులు అనారోగ్యం పాలైనా, పనిచేసే సమయంలో ప్రమాదానికి గురైనా ప్రథమ చికిత్స అందించేందుకు వీలుండేది. ఏటా కర్మాగారం బడ్జెట్‌లో రూ.5 లక్షలు నిధులు కేటాయించేవారు. గానుగాట ముగియగానే ఆసుపత్రిని మూసేస్తున్నారు. వైద్యుడు లేకపోవడంతో ఆసుపత్రి ఉన్నా.. లేనట్లుగా ఉందని కార్మికులు వాపోతున్నారు.

బడ్జెట్‌లో నిధుల కేటాయింపు

ప్రస్తుతం ఆసుపత్రిలో వైద్యుడు లేరు. ఎమ్మెల్యే సూచన మేరకు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వైద్యుడ్ని నియమిస్తాం. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.మూడు లక్షలు కేటాయించాం. త్వరలోనే వైద్య సేవలు అందేలా చూస్తాం.

– సన్యాసినాయుడు, ఎండీ

ఎత్తిపోతలపై ఆశల చిగురింత

తాజా అంచనాలతో రీటెండర్లకు సన్నాహాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే

మెట్ట ప్రాంత రైతుల ఎదురుచూపులు ఫలించే సూచనలు కనిపిస్తున్నాయి. లింగభూపాలపుర అగ్రహారంలో అసంపూర్తిగా ఉన్న ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తాజా అంచనాలతో ప్రతిపాదనలు పంపేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. సవరించిన అంచనాల ప్రకారం అవసరమైన నిధులు మంజూరుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రీటెండర్లు పిలిచి మిగిలిన పనులను పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.



వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో..

లింగభూపాలపుర అగ్రహారంలో మెట్ట భూములకు సాగునీరందించేందుకు ఎత్తిపోతల పథకం నిర్మించారు. 2016లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.4.5 కోట్ల నిధులు మంజూరు చేసింది. 90 శాతం పనులు అప్పుడే పూర్తయ్యాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురవడంతో మిగతా పది శాతం పనులు పూర్తికాలేదు. గత ఐదేళ్లుగా ఎత్తిపోతల పథకం అసంపూర్తిగానే ఉండిపోయింది. దీనిపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి.



అధికారులు, గుత్తేదారుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

రూ.1.5 కోట్లు అవసరం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ఎత్తిపోతల పూర్తిపై ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు దృష్టిసారించారు. ఇందులో భాగంగా సంబంధిత అధికారులతో ఇటీవల సమీక్ష నిర్వహించారు. సాధ్యమైనంత త్వరగా ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఎలా ముందుకెళ్లాలనే విషయమై అధికారులతో చర్చించారు. ఇప్పటి వరకు పనులు చేపట్టిన గుత్తేదారును పిలిచి మాట్లాడారు. పనులు ప్రారంభించి తొమ్మిదేళ్లు పూర్తవడంతో పాత ధరల ప్రకారం మిగతా పనులు పూర్తి చేయలేనని గుత్తేదారు ఎమ్మెల్యేతో చెప్పారు. తాజా అంచనాలతో పెండింగ్ పనులు పూర్తికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజు అధికారులకు సూచించారు. ఈ లెక్కన రూ.1.5 కోట్లు అవసరవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిధులు మంజూరు కాగానే రీటెండర్లు పిలుస్తామన్నారు.

ఊరందరి గ్రంథాలయం

500 పుస్తకాలతో ప్రారంభం

కె.కోటపాడు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంపై ఆసక్తి ఉన్నా.. స్థానికంగా గ్రంథాలయం లేకపోవడం ఎ.కోడూరు గ్రామస్థులకు లోటుగా అనిపించింది. కె.కోటపాడు, చౌడువాడల్లో ప్రభుత్వ శాఖా గ్రంథాలయాలు ఉన్నా.. ఆ గ్రామాలు దూరంగా ఉండటం, అక్కడకు వెళ్లి రావడం ఇబ్బందికరంగా మారింది. గ్రామానికి వచ్చే దిన పత్రికలను చదవడం వరకే పరిమితం కాకుండా సొంతంగా గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవాలనుకున్నారు. యువకులు, పెద్దలు సిరి ఫౌండేషన్ సహకారంతో 2017లో శ్రీవివేకానంద సామాజిక గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అన్ని వర్గాలకు చెందిన పాఠకులకు ఉపయోగపడేలా ఫౌండేషన్ ప్రతినిధులు ఐదొందలకుపైగా పుస్తకాలను సమకూర్చారు. వీటితోపాటు పిల్లలకు నీతి కథలు, విద్యార్థులు, యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు, వృద్ధులకు ఆధ్యాత్మిక సంబంధ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని దిన పత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలను తెప్పిస్తున్నట్లు సర్పంచి అక్కునాయుడు చెబుతున్నారు. ఎవరికి ఏ పుస్తకం కావాలంటే అది ఇచ్చేందుకు, గ్రంథాలయం నిర్వహణ కోసం రూ.2 వేల వేతనంతో ఒకర్ని నియమించామని, పంచాయతీ నుంచి జీతం చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.



ఎ.కోడూరు గ్రంథాలయం



గ్రంథాలయంలో పుస్తకాలు

రైతులకు పట్టాలు మంజూరు చేయండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: గొలుగొండ మండలంలోని రైతులకు సాగు పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని జనసేన నాయకులు ఆర్డీఓ వి.వి.రమణకు విజ్ఞప్తి చేశారు. ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు చక్రవర్తి తదితరులు శనివారం ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఏళ్ల తరబడి భూములను సాగుచేసుకుంటున్న కొంగసింగి, పాత కృష్ణదేవిపేటల్లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు వాటిపై శాశ్వత హక్కు కల్పించేందుకు పట్టాదారుపాసు పుస్తకాలు అందజేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందుకు ఇసుక అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ నేతలు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, ఎన్నం రమణ, మోపాడ సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారంలో అక్రమాలపై దర్యాప్తునకు డిమాండు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఉరకగెడ్డ జలాశయం నిర్వాసితులకు పరిహారం పంపిణీలో అక్రమాలను చోటుచేసుకున్నాయని, సమగ్ర దర్యాప్తు చేయాలని సీపీఎం నాయకులు డిమాండు చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి లోకనాథం, వెంకన్న, శంకరరావు, నర్సింహమూర్తి తదితరులు శనివారం జలాశయాన్ని సందర్శించి బొడ్డరేవు, చినబొడ్డరేవు గిరిజనులతో సమావేశమయ్యారు. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. భవాని, బీటీ దొర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చెయ్యాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలని సీపీఎం నాయకుడు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. భవన నిర్మాణ కార్మికులతో కలిసి దేవరాపల్లిలో శనివారం ఆందోళన చేపట్టారు. బీటీ దొర తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేస్తేనే ఫలితం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకుని సాధించేందుకు కృషి చేస్తేనే ఫలితం ఉంటుందని తహసీల్దారు రమాదేవి సూచించారు. మాడుగుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సీవీఎస్ఎస్ శాస్త్రి అధ్యక్షతన శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. చదువులో రాణిస్తున్న పది మంది విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్రీనివాసరావు, సూర్యారావు, దేవి, శైలజ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743
చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74737

కె.కోటపాడు, న్యూస్‌టుడే

సమస్య: కె.కోటపాడు మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలోని భవనం 14 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

–వేచలపు కాసుబాబు, మేడిచర్ల

★ పరిశీలించి మరమ్మతుకు ప్రతిపాదనలు పెడతాం.

– సాంబశివరావు, ఎంపీడీఓ

అన్నపూర్ణాదేవిగా దర్శనం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండు సమీపంలోని దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో కనకదుర్గమ్మను శనివారం అన్నపూర్ణాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భవానీలతో ఆలయం కిటకిటలాడింది. సహస్ర నామార్చన, సామూహిక కుంకుమ పూజలు కొనసాగాయి. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



అన్నపూర్ణాదేవి అలంకరణలో కనకదుర్గమ్మ

చోడవరం/పట్టణం: పట్టణంలో బానయ్య కోనేరు వద్ద ఏర్పాటు చేసిన మండలంలో దుర్గాదేవిని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు తదితరుల దర్శించుకున్నారు. భవానీలకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణను తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు ప్రారంభించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని కరెన్సీ నోట్లతో అలంకరించారు. స్థానిక దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సహస్ర నిమ్మకాయలు, కూరగాయలతో అలంకరించి హోమం చేశారు.



చోడవరంలో దుర్గాదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజు

చీడికాడ: అప్పలరాజుపురం మెట్టపై లలితాదేవి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు.

రావికమతం: కొత్తకోటలో దుర్గాదేవి అన్నపూర్ణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శాంతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మండపంలో అమ్మవారికి పులిహోరను నైవేద్యంగా పెట్టి భక్తులకు పంచారు.

కె.కోటపాడు: చౌడువాడ శివాలయంలో శనివారం రాత్రి భవానీలు దుర్గాదేవి పడిపూజ నిర్వహించారు. గురుభవానీల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు చేసి అమ్మవారి విగ్రహాన్ని పాలతో అభిషేకం చేశారు.



కొత్తకోట దుర్గాదేవి మండపంలో..



చౌడువాడలో భజన చేస్తున్న భవానీలు

గట్టు తెగి పోటెత్తిన మురుగు

రావికమతం, న్యూస్‌టుడే: మురుగు నీటితో తట్టబంద కూడలి శనివారం జలమయమైంది. చెరువు గట్టు తెగిపోవడంతో నీరంతా కూడలిలోకి చేరింది. ఇటీవల కురిసిన వర్షాలకు కూడలికి ఎగువనున్న చిలక చెరువు నిండింది. కాలువలు పూడికపోవడంతో నీరంతా బయటకు వెళ్లే దారి లేక గట్టు తెగింది. కూడలికి నాలుగు వైపులా డ్రైనేజీలు లేకపోవడంతో నీరంతా రోడ్డుపైకి చేరడంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు ఇబ్బంది పడ్డారు.



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈగా సూర్యనారాయణ

చోడవరం, న్యూస్‌టుడే: గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) చోడవరం సబ్ డివిజన్ డీఈఈగా అల్లు సూర్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కృష్ణ సబ్బవరం డీఈఈగా బదిలీ అయ్యారు. చోడవరం ఏఈగా నర్సింహరావు రాగా, ఇక్కడి నుంచి కనకమ్మ చీడికాడ మండలానికి బదిలీ అయ్యారు. ఈవోఆర్డీగా మహేష్ నియమితులయ్యారు.

రోలుగుంట: మండల పరిషత్తు అభివృద్ధి అధికారిగా వీఎస్ నాగేశ్వరావు బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ప్రభాకరరావు శ్రీకాకుళం బదిలీ అయ్యారు.

కె.కోటపాడు: మండలంలో పలువురు వీఆర్వోలు బదిలీ కాగా వారి స్థానంలో వచ్చిన వారు తహసీల్దారు భాగ్యవతికి సంబంధిత పత్రాలు అందజేసి విధుల్లో చేరారు. పూడి శేషగిరి (ఆర్లి), పూడి సురేశ్ (చౌడువాడ), విజయలక్ష్మి (కింతాడ), రాజేశ్వరి (మర్రివలస), సునంద (కె.సంతపాలెం), రూపాదేవి (రొంగలినాయుడుపాలెం), విజయశ్రీ (గరుగుబిల్లి) వీఆర్వోలుగా బాధ్యతలు స్వీకరించారు.

తహసీల్దార్‌కు వీడ్కోలు

మాకవరపాలెం: మండల రెవెన్యూ అధికారిగా రెండేళ్లపాటు విధులు నిర్వహించి అరకులోయ బదిలీ అయిన ప్రసాదరావుకు మండల తెదేపా నాయకులు శనివారం సత్కరించి వీడ్కోలు పలికారు. ప్రజలకు మంచి చేసిన అధికారులు ఎప్పటికీ గుర్తుండి పోతారని శెట్టిపాలెం సర్పంచి అల్లు రామునాయుడు అన్నారు. కార్యక్రమంలో జయబాబు, వెంకటగిరి, రామచంద్రరావు, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న గ్రామ సింహాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో వీధి శునకాల బెడద ఎక్కువైంది. వీధిలోకి రావాలంటే మహిళలు, చిన్నపిల్లలు హడలిపోతున్నారు. మాకవరపాలెం నుంచి జీవనోపాధి కోసం బయట పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళలు అర్ధరాత్రి సమయంలో విధుల నుంచి బస్సులు దిగి గుంపులుగా ఇళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మగవారు కర్రలు పట్టుకుని కాపలాకాచి వీరిని ఇళ్లకు తీసుకువెళుతున్నారు. రాత్రి సమయంలో ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాల వెనుక కుక్కలు వెంటపడి వెంబడించడంతో హడలిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి శునకాల నివారణకు చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకుంటున్నారు.



మాకవరపాలెం వీధుల్లో సంచరిస్తున్న శునకాలు

వీధి కుక్కలకు టీకాలు

నర్సీపట్నం అర్బన్: వీధి కుక్కలకు రేబీస్ టీకాలు వేసే కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు శ్రీకారం చుట్టారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో శనివారం 70 కుక్కలకు టీకాలు వేశారు. మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, పారిశుద్ధ్య విభాగం అధికారి చిట్టిబాబు పర్యవేక్షించారు.

కుక్కల దాడిలో జీవాలకు గాయాలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: రామయోగి అగ్రహారంలో వీధి కుక్కలు శనివారం జీవాలపై దాడి చేశాయి. రైతు బోను సత్యనారాయణకు చెందిన రెండు ఆవు దూడలు, మరో రైతుకు చెందిన గేదె పెయ్య, మరొకరికి చెందిన మూడు మేకలు గాయపడిన వాటిలో ఉన్నాయి.

మురుగు తటాకంలా జగనన్న కాలనీ



లోతట్టు ప్రాంతంలో మురుగు తటాకం

రావికమతంలోని జగనన్న కాలనీలో రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ సదుపాయాల్లేవు. కాలనీకి వెళ్లే దారంతా తుప్పలు పెరిగి చిట్టడివిని తలపిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీ ముంపునకు గురైంది. లోతట్టు ప్రాంతాల్లో రోజుల తరబడి నీరు నిలిచి మురుగు తటాకాన్ని తలపిస్తోంది. ఇక్కడ 25 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు మంజూరు చేయడంతో లబ్ధిదారులంతా నిర్మాణం చేపట్టారు. 20కిపైగా ఇళ్ల నిర్మాణం పూర్తవగా మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. ఇప్పటికే గృహ ప్రవేశాలు చేసిన వారు కాలనీలో వసతులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్తు ఉప కేంద్రం పక్కగా దారి చేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు. మరోవైపు చెరకు కాటా నుంచి మట్టి రోడ్డు ఉండగా అటుగా వెళ్తున్నారు. కాలనీలో సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, రావికమతం



కాలనీకి వెళ్లే దారిలో తుప్పలు



విద్యుత్తు ఉప కేంద్రం నుంచి దారిలా..

వంతెనపై తుప్పలు.. చోదకులకు తిప్పలు

గొలుగొండ, న్యూస్‌టుడే: చోద్యం - కృష్ణదేవిపేట మార్గంలో గుజ్జుమానుపాకల దరి బొడ్డేవు గెడ్డపై బ్రిటిష్ కాలం నాటి వంతెన రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. వంతెనకు ఇరువైపులా తుప్పలు పెరిగాయి. వంతెనకు రెండు వైపులా 50 మీటర్ల దూరంలో ప్రమాదకర మలుపులున్నాయి. ఇక్కడ రోడ్డు ఇరుకుగా ఉండటం, ఎదురెదురుగా లారీలు, బస్సులు వస్తే తప్పుకోవడం ఇబ్బంది అవుతోంది. ర.భ.శా. అధికారులు స్పందించి తుప్పలను తొలగించాలని వాహనచోదకులు కోరుతున్నారు.



చోద్యం-కృష్ణదేవిపేట మధ్య బొడ్డేవు వంతెనపై మొక్కలు

శరభవరం వస్తే వణకాల్సిందే!

నాతవరం మండలం శరభవరం వద్ద నర్సీపట్నం-తుని రహదారి దారుణంగా తయారైంది. ఇక్కడ వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నా సత్వర చర్యలు తీసుకునేలా ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించడం లేదు. ఈమధ్యనే స్థానిక యువత శ్రమదానంతో కొంతమేర గుంతలు కప్పినా సమస్య తీవ్రత అధికంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. తుని, కోటనందూరు, నాతవరం, నర్సీపట్నం మండలాలకు చెందిన ప్రజలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. పలువురు వాహనదారులు ఇక్కడ వాహనాలు గుంతల్లో పడి బాగా దెబ్బతిన్న సంఘటనలున్నాయి. ప్రత్యామ్నాయ మార్గం కూడా లేకపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిని మెరుగుపరచాలని కోరుతున్నారు.



తుని రోడ్డులో శరభవరం వద్ద పరిస్థితి

– న్యూస్‌టుడే, నాతవరం

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తిలో..
లక్ష్మీకాంత్
స్క్రీన్-1 - దేవర
స్క్రీన్-2 - శ్వాగ్

కమనీయం.. సిరి నరసింహుల నిత్యకల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో నిత్య కల్యాణోత్సవం శనివారం సింహగిరిపై కమనీయంగా జరిగింది. అర్చకులు వేకువజామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన, బాలభోగం సేవలు జరిపారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

మేమున్నాం.. మీకు తోడుగా 10 AM - 1 PM
పెందుర్తి : 90598 98721 వేపగుంట: 93472 79909

సమస్య: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ బీ-జోన్ పార్కు దరి ఆర్‌కే ప్లాజా సమీపంలో 24ఎ/1/5 స్తంభానికి ఉన్న వీధి దీపం చాన్నాళ్లుగా వెలగడం లేదు. శివారు ప్రాంతం కావడంతో చీకట్లో రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బి.రోహిణి, సుజాతనగర్ బీ-జోన్

సమాధానం: మీ ప్రాంతంలో వెలగని వీధి దీపానికి త్వరలోనే మరమ్మతు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - శివ రామ్‌ప్రసాద్, ఏఈ, 97వ వార్డు

– న్యూస్‌టుడే, పెందుర్తి

అ వీ ఇ వీ

● స్కిల్‌హబ్ శిక్షణకు ఆహ్వానం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ ఆవరణలోని స్కిల్‌హబ్‌లో ఉచిత శిక్షణకు ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో కోరారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0లో భాగంగా వెల్డింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ కోర్సులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పదో తరగతి పాసైన 18 నుంచి 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఔత్సాహికులు 9014766143 నెంబర్‌లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణ ప్రారంభ తేదీ త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

● డిగ్రీలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తెలిపారు. బీఏలో 3, బీఎస్సీ ఆనర్స్ ఫిజిక్స్‌లో 28 సీట్లు, బీఎస్సీ హానర్స్ బోటనీ 15, బీఎస్సీ హానర్స్ కెమిస్ట్రీలో 5 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. ఈనెల 7 నుంచి 9 వరకు రూ.400 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి చేరవచ్చునన్నారు. అదనపు రుసుముతో రూ.500 చెల్లించి ఈనెల 10 నుంచి 12 సాయంత్రం 5 గంటలలోపు అడ్మిషన్ పొందవచ్చునన్నారు. అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్సు కాపీలతో కళాశాలకు హాజరుకావాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 9441400060 నెంబరులో సంప్రదించాలన్నారు.

● విద్యార్థులకు ముగిసిన ఇంటర్న్‌షిప్

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్య శిక్షణలో భాగంగా దసరా సెలవుల్లో చేపట్టిన మూడు రోజుల ఇంటర్న్‌షిప్ శనివారంతో ముగిసిందని ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి తెలిపారు. విద్యార్థులు పెందుర్తిలోని మారుతీ గ్యారేజీలో నిపుణుల పర్యవేక్షణలో పలు అంశాలపై శిక్షణ పొందారు. రెండవ విడత సంక్రాంతి సెలవుల్లో ఇంటర్న్‌షిప్ ఉంటుందని చిన్నమ్మాయి తెలిపారు. కార్యక్రమంలో వృత్తి విద్య శిక్షకుడు మహేశ్ పాల్గొన్నారు.

● చికిత్స పొందుతూ యువకుడి మృతి


బోర మహేశ్ (పాతచిత్రం)

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలం సరిపల్లి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్లు పెందుర్తి సీఐ కేవీ. సతీశ్‌కుమార్ తెలిపారు. బీమిలి దరి పాత పరదేశిపాలెం ప్రాంతానికి చెందిన బోర మహేశ్(21) నగరంలోని ఓ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. స్నేహితులతో కలిసి సరిపల్లి దరి వాటర్ ఫాల్స్‌కు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా సరిపల్లి పెట్రోల్ బంకు సమీపంలో పెందుర్తి వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తలకు గాయమైన మహేశ్‌ను స్థానికులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు.

ఆ దారిలో ప్రయాణం.. ఓ సాహసం..!!

లంకెలపాలెం నుంచి సబ్బవరం వరకు ఉన్న రహదారి అత్యంత దారుణంగా తయారైంది. అడుగడుగునా ఉన్న భారీ గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. ఈ రోడ్డులో ప్రయాణమంటే సాహసం చేయాల్సిందే. వర్షం కురిస్తే ప్రయాణం వాయిదా వేసుకోవాల్సిందే తప్ప మరో గత్యంతరం లేదు. ఏళ్ల తరబడి పరవాడ, సబ్బవరం మండలాల ప్రజలు ఈ దారిలో వెళ్లలేక నలిగిపోతున్నారు. – ఈనాడు, విశాఖపట్నం








అనుమతి ఉన్నవారే బాణసంచా తయారు చేయాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రజలు బాణసంచా తయారు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, కేవలం లైసెన్సు ఉన్నవారు మాత్రమే బాణాసంచా తయారు చేయాలని పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ తెలిపారు. సబ్బవరం పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొగలిపురం, మల్లునాయుడుపాలెం, గంగవరంలోని లైసెన్సులు ఉన్న నాలుగు బాణసంచా తయారీ కేంద్రాలను సందర్శించామన్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం వారు బాణసంచా దుకాణాలను నిర్వహిస్తున్నారన్నారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని చిన్న పిల్లలను ఎవరైనా బాణసంచా తయారీ కేంద్రాల్లో నియమించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది తమ ఇళ్లల్లో ఎటువంటి అనుమతి లేకుండా బాణసంచా తయారీ చేస్తుంటారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దసరా సెలవుల నేపథ్యంలో తమ ఇళ్లను వదిలి స్వగ్రామాలకు వెళ్లేవారు విలువైన సామగ్రిని తమ వెంట తీసుకెళ్లాలని లేకుంటే బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇచ్చినవారిపై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.

ఎన్ఐటీతో శంకర్ ఫౌండేషన్ ఎంవోయూ


మాట్లాడుతున్న రాధాకృష్ణన్

వేపగుంట, న్యూస్‌టుడే: కృత్రిమ మేధతో కంటి వైద్యపరీక్షల నిర్ధారణకు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ముందడుగు వేసిందని ఫౌండేషన్ జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్ తెలిపారు. ఆసుపత్రి అర్ధ సంవత్సర ప్రగతిపై శనివారం ఫౌండేషన్ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధతో గ్లకోమా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు తాడేపల్లిగూడెంలోని ఎన్ఐటీ సంస్థతో ఎంవోయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఐకేర్‌లో నూతన అధ్యాయం సృష్టించడం కోసం ఈ ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలో అత్యధిక శస్త్రచికిత్సలు(4,58,297) జరిపిన ఆసుపత్రిగా శంకర్ ఫౌండేషన్ నిలిచిందన్నారు. సిబ్బంది కృషితో శ్రీకాకుళం, మద్దిలపాలెం, గాజువాక, మధురవాడలో శాఖలు ఏర్పాటు చేసుకోగలిగామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని శాఖలు ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు 15,714 శస్త్రచికిత్సలు చేశామన్నారు. సమావేశంలో ప్రజా సంబంధాల అధికారి బంగార్రాజు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతల స్వీకరణ


డి.శివకృష్ణ


ఎంఎస్ఎస్ఎన్ రెడ్డి


సీహెచ్ శ్రీనివాసరావు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా సబ్బవరం మండలానికి వచ్చిన వివిధ శాఖల అధికారులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈగా డి.శివకృష్ణ విధుల్లో చేరారు. ఈయన సబ్బవరం, పరవాడ మండలాలను పర్యవేక్షించనున్నారు. గతంలో చోడవరం, అనకాపల్లి, అచ్యుతాపురం మండలాల్లో పని చేశారు. ఈయన స్వస్థలం ఏలూరు.

★ గృహనిర్మాణ శాఖ ఏఈగా ఎంఎస్ఎస్ఎన్ రెడ్డి విధుల్లో చేరారు. ఈయన పరవాడ నుంచి సబ్బవరం మండలానికి బదిలీపై వచ్చారు. గతంలో జీకేవీధి మండలంలో విధులు నిర్వహించారు.

★ వెలుగు ఏపీఎంగా సీహెచ్ శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన చీడికాడ, పెందుర్తి, డీఆర్‌డీఏ విశాఖలో విధులు నిర్వహించారు. ఈయన స్వగ్రామం పద్మనాభం.

7న మండల సమావేశ మందిరం ప్రారంభం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలాన్ని గతంలో ఉత్తమ మండలంగా గుర్తించారు. ఈ మేరకు ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. ఈ మేరకు విడుదలైన నిధులతో మండల సమావేశ మందిరంపై మరో అంతస్తు నిర్మించారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు నూతన భవనాన్ని సోమవారం ప్రారంభిస్తారని ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు.


సుజాతనగర్‌లో అన్నపూర్ణాదేవి



సప్తగిరినగర్‌లో ధైర్యలక్ష్మి


ఎస్ఆర్‌పురంలో గాయత్రీమాత


శ్రమశక్తినగర్‌లో..


నాయుడుతోట ఆలయంలో..


విరాట్‌నగర్‌లో..


పెదతాడి గ్రామంలో..

అన్నపూర్ణే.. సదాపూర్ణే..


కృష్ణానగర్‌లో..


తాడికాలనీలో..


ధర్మారాయుడుపేటలో..

నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ.. అంటూ అశేష భక్తజనం అన్నపూర్ణేశ్వరీ మాతను భక్తిశ్రద్ధలతో కొలిచారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం జగన్మాత అన్నపూర్ణగా పూజలందుకున్నారు. నియోజకవర్గంలోని పలు ఆలయాలు, సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న పూజల్లో భాగంగా సామూహిక కుంకుమార్చనలు సంప్రదాయబద్ధంగా జరిపారు. అధిక సంఖ్యలో మహిళలు పూజల్లో పాల్గొని అమ్మవారిని ఆరాధించారు.
– న్యూస్‌టుడే, పెందుర్తి, వేపగుంట, పరవాడ, సబ్బవరం


కాళీ అవతారంలో దేవీపురం రాజరాజేశ్వరీమాత


మణిపురం భువనేశ్వరి దేవి


పిట్టవానిపాలెంలో..


లంకెలపాలెం కూడలిలో..


చింతలగ్రహారం కృష్ణాలయంలో...


గుల్లేపల్లిలో అమ్మవారిని దర్శించుకుంటున్న నేతలు


సబ్బవరం దుర్గమాంబ సన్నిధిలో...


ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో...


శారదాపీఠంలో పూజలు చేస్తున్న పీఠాధిపతులు

పారిశుద్ధ్య సిబ్బందికి సత్కారం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: ఇటీవల వరదల కారణంగా విజయవాడలో ఇబ్బందులు పడిన ప్రజలకు సేవలు అందించి అధికారుల మన్ననలు పొందిన జీవీఎంసీ 79వ వార్డు పారిశుద్ధ్య సిబ్బందికి శనివారం లంకెలపాలెంలో సత్కారం చేశారు. వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి శానిటరీ వర్కర్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వరదలో తిరుగుతూ సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, కనకేశ్వరరావు, గంగునాయుడు, వెంకటేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


సత్కరించిన సిబ్బందితో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, అధికారులు

నిర్లక్ష్యానికి నిదర్శనం

దర్పణం



అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది ఈ విద్యుత్తు స్తంభం. సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో మంచినీటి ట్యాంకు వద్దనున్న విద్యుత్తు స్తంభానికి తీగజాతి మొక్కలు భారీగా అల్లుకుపోయాయి. దీనివల్ల వీధి దీపాలు వెలగకపోవడమే కాకుండా తరచూ నిప్పురవ్వలు కిందకు రాలుతున్నాయని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సరఫరాలో హెచ్చుతగ్గులు రావడంతో ఇంట్లోని ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు మరమ్మతులకు గురవుతున్నాయని వాపోతున్నారు. ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది దీనివంక కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి తీగజాతి మొక్కలను తొలగించాలని వారంతా కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, సబ్బవరం

ఇసుకను అందుబాటులో ఉంచేలా చూడాలి



ఆందోళన చేస్తున్న సీఐటీయూ ప్రతినిధులు

పరవాడ, న్యూస్‌టుడే: అందరికీ ఇసుకను అందుబాటులో ఉంచి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని పరవాడ ఫార్మాసిటీలో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక దొరక్కపోవడంతో పాటు రేట్లు విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురై వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులయినా ఉచితంగా ఇసుక దొరకడం లేదన్నారు. కార్యక్రమంలో వీరునాయుడు, దుర్గారావు, మణి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక


లక్ష్యను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

పరవాడ, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలో ఈనెల 7 నుంచి 10 వరకు నిర్వహించనున్న జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని మువ్వ లక్ష్య ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు శనివారం తెలిపారు. శ్రీకాకుళంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి అర్హత సాధించిందన్నారు. ఈమేరకు విద్యార్థిని లక్ష్యను ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్, శిక్షకులు శనివారం అభినందించారు. జాతీయ పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


పంచముఖ ఆంజనేయస్వామి

పరవాడ, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ పరవాడ సినిమాహాల్ కూడలిలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ 5వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు, హోమాలు జరిపారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఉచితంగా ప్రసాదాలను పంపిణీ చేశారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు


అలంకరణలో శ్రీనివాసుడు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన వేంకటేశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసుడిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పండగకు ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: పండగ రోజుల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రత్యేక రైళ్లు నడపుతున్నట్లు వాల్తేరు సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. నవంబరు 7 నుంచి డిసెంబర్ 26 వరకు ప్రతీ గురువారం న్యూటిన్‌సుఖియా-ఎస్.ఎం.వి.టి బెంగళూరు (05952) ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. నవంబరు 11 నుంచి డిసెంబరు 30 వరకు ఎస్.ఎం.వి.టి బెంగళూరు- న్యూటిన్ సుఖియా (05951) రైలు దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం మీదుగా రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు.

★ విజయవాడ-శ్రీకాకుళం రోడ్డు: ఈనెల 6, 7, 8 తేదీల్లో విజయవాడ- శ్రీకాకుళం రోడ్డు (07215), 7, 8, 9 తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు- విజయవాడ (07216) ప్రత్యేక రైలును నడపనున్నట్లు తెలిపారు. ప్రయాణికులు గమనించి ఈ రైలు సేవలను వినియోగించుకోవాలని కోరారు.

రొమ్ము క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే అదుపు చేయొచ్చు


మాట్లాడుతున్న కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ శివానంద, చిత్రంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, డాక్టర్ శిల్ప తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రొమ్ము క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే అదుపు చేయవచ్చునని ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ పి.శివానంద, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ బుజ్జిబాబు, ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.శిల్ప పేర్కొన్నారు. కేజీహెచ్ మెడికల్ ఆంకాలజీ ఆధ్వర్యంలో ప్రపంచ రొమ్ము క్యాన్సర్ మాసోత్సవాలను శనివారం ప్రారంభించారు. రొమ్ము క్యాన్సర్‌కు దారి తీసే కారకాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. క్యాన్సర్‌ను నిర్ధారించేందుకు అవసరమైన మెమోగ్రఫీ పరీక్షలను కేజీహెచ్‌లో ఉచితంగా నిర్వహిస్తామన్నారు. రోజుకు 10 నుంచి 15 మందికి చొప్పున సెలవు దినాలు మినహా మిగిలిన అన్ని రోజుల్లో రానున్న రెండు నెలల పాటు పరీక్షలు నిర్వహించనున్నామని 40 ఏళ్లు దాటిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెయిల్‌లో విలీనమే పరిష్కారం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయకపోతే పోరు తీవ్రతరం చేస్తామని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు హెచ్చరించాయి. శనివారం స్టీల్‌ప్లాంట్ బీసీగేటు వద్ద నిర్వహించిన నిరసనలో పలువురు మాట్లాడారు. కేంద్రం నాన్చుడు ధోరణి వీడి, సెయిల్‌లో విలీనంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండు చేశారు. ఆదివారం నిర్వహించే మానవహారాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అఖిలపక్ష నాయకులు అనిపెద్ది మసేన్‌రావు, బొడ్డు పైడిరాజు, జెర్రిపోతుల ముత్యాలు, దొమ్మేటి అప్పారావు, జి.గణపతిరెడ్డి, జి.రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి, న్యూస్‌టుడే : ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆదివారం నిర్వహించే మానవహారాన్ని విజయవంతం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కోరారు. శనివారం అగనంపూడి పరిధి శనివాడ వేపచెట్టు కూడలిలో ప్రచారం నిర్వహించారు. ఉక్కు కార్మికులు, నిర్వాసితులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు శీరంశెట్టి గోవిందరావు, అట్టా అప్పారావు, హరినాథ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


బీసీగేటు వద్ద ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు